




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక | 53 | కర్నూలు | బుధవారం 19 మార్చి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

**లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు**



న్యూఢిల్లీ,మార్చి18((శ్రీచక్ర): కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు.కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఈ మహాసంరంభంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సంరంభం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతీ నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు.. అసలు కారణమిదే..

అమరావతి:(శ్రీచక్ర) ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇవాళ ఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా సమీపంలోని ఎయిర్ ఫోర్స్ ఆడిటోరియానికి వెళ్లనున్నారు. శివరాజ్ సింగ్ చౌహన్ కుమారులు కార్తికేయ, కునాల్‌ల వివాహ రిసెప్షన్‌కు చంద్రబాబు హాజరుకానున్నారు. అనంతరం అధికార నివాసానికి వన్ జన్‌పద్‌కు చంద్రబాబు వెళ్తారు.ఢిల్లీలో టీడీపీ ఎంపీలతో చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. పార్లమెంటు సమావేశాలు తదితర అంశాలపై ఎంపీలతో చంద్రబాబు నాయుడు చర్చించనున్నారు.రే



పు(బుధవారం) కూడా ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. రేపు గేట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో చంద్రబాబు సమావేశం కానున్నారు. వివిధ రంగాల్లో ఏపీకి సహకారంపై రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందాలను సీఎం చంద్రబాబు కుదర్చుకోనున్నారు.బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ నెలాఖరులో అమరావతి పనుల పున:ప్రారంభానికి మోదీని ఆహ్వానించనున్నారు. ఈ భేటీ సందర్భంగా రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులతోపాటు పలు ఇతర అంశాలపై ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించనున్నారు.

# అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్

**రుచి చూసిన స్పీకర్, సిఎం తదితరులు**



అమరావతి,మార్చి18(శ్రీచక్ర):ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రెండు అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న, డిప్యూటీ స్పీకర్ రఘురామ, పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు కాఫీ అందించారు. సీఎం సహా వారంతా కాఫీ రుచి చూశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో కాఫీ స్టాల్‌ను ఛైర్మన్ మోషేను రాజు ప్రారంభించారు. కాఫీ రుచి బాగుందని వీరంతా కితాబునిచ్చారు. అరకు కాఫీని మరింత ఉధృతంగా ప్రమోట్ చేయాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు.

# విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు

**ఎన్‌సిసికి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు**

**ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు చర్చలో లోకేశ్**

అమరావతి,మార్చి18(శ్రీచక్ర)విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు తీసుకొచ్చామని, అందులోని లోపాలు సరిదిద్ది కొత్త చట్టం తెస్తామన్నారు. ఎన్‌సిసికి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటుపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామన్నారు. యువగళం పాదయాత్రలో చేనేతలో కష్టాలు ప్రత్యక్షంగా చూశానని, చేనేత కళాకారులకు ఉచిత విద్యుత్‌కు క్యాబినెట్ ఆమోదం సంతోషాన్నిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు 2025ను మంత్రి లోకేష్ సభలో ప్రవేశపెట్టారు. బిట్స్ ప్రాంగణాన్ని అమరావతిలో ఏర్పాటు కోసం 70 ఎకరాలను కేటాయిస్తూ నిన్న కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. డీప్ టెక్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు- చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రణాళిక



చేస్తున్నారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేసే చేయాలని పఎ÷-లాన్ చేస్తున్నాం. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీ- బిల్లును తీసుకొచ్చాం. అందులో కొన్ని లోపాలు ఉన్నాయి, వాటిని సరిదిద్ది సరికొత్త చట్టాలను తెస్తాం' అని మంత్రి నారా లోకేష్ చెప్పారు.స్కూళ్లలో ఎన్సీసీతో పాటు- ప్లే గ్రౌండ్స్, ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులపై సభ్యుల ప్రశ్నలకు అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ సమాధానాలు ఇచ్చారు. ఎన్సీసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు-పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామని, త్వరలో ఈ అంశానికి సంబంధించి నిర్ణయం తీస్కుంటామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులు, ఇతర అంశాలపై మానిటరింగ్ జరుగుతోందని మంత్రి లోకేష్ బదులిచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందన్నారు.

# ఢిల్లీ నుంచి ఎప్పుడొస్తారు

**కొల్లేరు రైతుల సమస్యపై మాట్లాడాలి**

**డిప్యూటి సిఎం పవన్‌తో బొత్స మాటామంతీ**

అమరావతి,మార్చి18(శ్రీచక్ర): అసెంబ్లీ సమావేశాల్లో అప్పుడప్పుడు ఆసక్తికర సంఘటనలు జరగడం సర్వసాధారణంగా చూస్తుంటాం. అధికార, విపక్ష నేతల మధ్య సరదా సంభాషణలు, సీరియస్ డిస్కషన్‌లు జరుగుతుంటాయి. సభలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలు చేసుకునే నేతలు.. అసెంబ్లీ ప్రాంగణాల్లో మాత్రం వారి మధ్య చమత్కారాలు, సరదా మాటలు దొర్లుతుంటాయి. అప్పుడప్పుడు పలు సమస్యలపై కూడా చర్చలు చేస్తుంటారు. ఇప్పుడు ఏపీ అసెంబ్లీలోనూ ఇలాంటి సంఘటనే జరిగింది. డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అసెంబ్లీలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల గ్రూప్ ఫోటో సందర్భంగా వీరిద్దరి మధ్య ఓ అంశం చర్చకు వచ్చింది. ఎలా ఉన్నారు అంటూ డిప్యూటీ సీఎంను బొత్స పలకరించారు. గ్రూప్ ఫోటో అనంతరం తిరిగి వెళుతూ మరోసారి కాసేపు డిప్యూటీ- సీఎంతో బొత్స మాట్లడారు. ఢిల్లీ నుంచి వచ్చాక ఎప్పుడు సభకు వస్తారు అని పవన్‌ను బొత్స అడిగారు.



# లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో వైకాపా దాడులు

**దాడులకు తెగబడ్డ వారిపై కేసులు నమోదు చేయండి**

**సిపికి ఆదేశాలు ఇచ్చిన హోంమంత్రి అనిత**

అమరావతి,మార్చి18(శ్రీచక్ర) ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో జరిగిన గొడవపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపై రెచ్చిపోయి రాళ్లతో దాడిచేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ పాకెట్లు, బాటిళ్లు, రాళ్లు విసిరిన ఘటనలో పోలీసులకు, భక్తులకు గాయాలయ్యాయి. ఈ దాడి ఘటనకు కారణమైన వారందరిపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు హోంమంత్రి ఆదేశించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలవడంపై అతని పరిస్థితిపై ఆరా తీశారు. నందిగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలని ఆమె ఆదేశించారు. అదుపు చేసి రక్షించాలనుకున్న పోలీసులని చూడకుండా దాడికి దిగితే సహించబోమని హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు తిరుణాలలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. అడ్డుకున్న పోలీసుసిబ్బందిపై రాళ్లతో దాడులు చేశారు. ఈ ఘటనలో పోలీసులకు గాయాలయ్యాయి. లక్ష్మీ తిరుపతమ్మ చిన్న తిరుణాలలో తెలుగుదేశం , జనసేన, వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో ప్రభల ఊరేగింపు



జరిగింది. టీడీపీకి చెందిన ప్రభ సెంటర్లో ఉండగా, వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రభ వర్గం రెచ్చగొట్టే చర్యలకు దిగింది. వాటర్ ప్యాకెట్లు బాటిళ్లు రాళ్లు విసిరారు. ఇది గమనించిన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు వెళ్లారు. దీంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపైనా రాళ్లు, వాటర్ ప్యాకెట్‌లు విసిరారు. ఈ ఘటనలో నలుగురు పోలీసు సిబ్బంది, ప్రజలకు గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. రెచ్చగొట్టేలా దాడులు చేసిన వారిపై కేసు నమోదు చేశారు. కాగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముందస్తు ప్రణాళికతోనే రెచ్చగొట్టే చర్యలకు దిగి.. పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు.

# 50 ఏళ్లకే పెన్షన్ ప్రతిపాదన ఆలోచిస్తాం

**కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం**

**మండలిలో పెన్షన్లపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానం**

అమరావతి,మార్చి18(శ్రీచక్ర): 50 ఏళ్లకు పెన్షన్లు ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు యాభై ఏళ్లకే పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదేళ్ల సమయం తీసుకుంది. మేము రాగానే వెంటనే ఒక వెయ్యి పెంచాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండలిలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి పెన్షన్లు మొదలుపెట్టారు. 2014లో పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేలకు టీడీపీ ప్రభుత్వం పెంచింది. వృద్ధాప్య పెన్షన్లతో పాటు మత్స్యకార, ట్రాన్స్ జెండర్ పెన్షన్లు కూడా ఇస్తున్నాం. కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం అని వివరించారు. ఏపీ శాసనమండలిలో పెన్షన్లపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని, కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయని వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఎన్ని తొలగించారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారని, బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదని వైసీపీ ఎమ్మెల్సీ ఇశ్రాయేల్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారు. బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదు. మీరు 50 ఏళ్లకే ఇస్తామన్న పెన్షన్లు ఇస్తారా? లేదా?. పెన్షన్ల పరిశీలన అంటూ తగ్గిస్తూ వెళ్తున్నారు. కూటమి నేతలు హామీ ఇచ్చిన విధంగా న్నాయి. కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయి. ఇప్పుడు పెన్షన్లు తొలగిస్తే ఎన్ని తొలగించారు?' అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రశ్నించారు. 'యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరొన్నారు.

# సంపాదకీయం

## వెల్ కమ్ టూ సునీత....

సునీతా విలియమ్స్.. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆమె రాక కోసం ఎదురుచూస్తోంది. వారం రోజుల కోసమని అంతరిక్షంలోకి వెళ్లిన ఆమె.. 9 నెలల తర్వాత భూమి మీదకు రానున్నారు. ఐఎస్ఎస్‌తో.. నాసా క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ కూడా విజయవంతమైంది. దాదాపు 300 రోజుల తర్వాత ఆవిడ తిరిగి వచ్చారు గతేడాది అంతరిక్షంలోకి వెళ్లిన సునీత విలియమ్స్.. దాదాపు 300 రోజుల తర్వాత దివి నుంచి భువికి తిరిగిరానున్నారు. ఆమె రాక కోసం.. ఈ భూగోళమంతా ఎదురుచూస్తోంది. ఆవిడని తిరిగి రప్పించేందుకు.. నాసా చేపట్టిన క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ సైతం విజయవంతమైంది. అస్ట్రోనాట్స్.. కొత్త క్రూకు వెల్‌కమ్ చెప్పారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో 11 మంది అస్ట్రోనాట్స్ ఉన్నారు. 2 రోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ పూర్తి కావడంతో బుధవారం సునీత విలియమ్స్.. భూమి మీదకు చేరుకున్నారు.సునీత విలియమ్స్.. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత సంతతి మహిళ. వ్యోమనౌకలో తలెత్తిన లోపాలతో.. ఆమె 9 నెలలుగా పైనే ఉండిపోయారు. గతేడాది జూన్ 5న సునీత అంతరిక్షంలోకి వెళ్లారు. తిరిగి అదే నెలలో భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ.. అది జరగలేదు. సునీత స్పేస్‌లోకి వెళ్లి.. 280 రోజులు దాటింది. భూకక్ష్యకు సుమారు 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కి.. సునీతను, ఆమె సహ వ్యోమగామి బుచ్ విల్మోర్‌ని.. బోయింగ్ స్టార్‌లైనర్ విజయవంతంగా తీసుకెళ్లింది.వారిని అక్కడ దించేసిన తర్వాత.. అది పనిచేయడం మానేసింది. నాసా టీమ్ భూమి మీద నుంచి స్టార్‌లైనర్‌కు చేసిన రిపేర్లు కూడా పనిచేయలేదు. అలా.. వారం రోజుల కోసం వెళ్లి.. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీత విలియమ్స్.. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ-10 వ్యోమ నౌకను స్పేస్‌లోకి పంపారుసునీత స్పేస్ ఎపిసోడ్‌లో గమ్మత్తైన విషయం ఏమిటంటే.. స్టార్ లైనర్ స్పేస్ షిప్‌ని టెస్ట్ చేసేందుకు వెళ్లిన సునీత, విల్మోర్.. అదే స్టార్ లైనర్ పనిచేయకపోవడంతో.. అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు.. వాళ్లిద్దరూ క్షేమంగా భూమి మీదకు దిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోవడం వల్ల.. సునీత ఆరోగ్య కాస్త క్షీణించింది. ఆవిడ బరువు తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. అంతరిక్షంలో పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని.. అందువల్ల బలహీనంగా కనిపిస్తున్నారని చెబుతున్నారు. దీర్ఘకాలంలో అంతరిక్షంలో ఉన్నవారికి.. స్పేస్ ఎనీమియా వస్తుంది. మైక్రో గ్రావిటీకి గురై.. ఎర్ర రక్తకణాల క్షీణత ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే.. ఇప్పటివరకు రిలీజైన ప్రతి ఫోటోలో.. సునీత ఆత్మవిశ్వాసంతో.. చిరునవ్వుతో కనిపించారు.అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ఎలాగైనా భూమిపైకి తీసుకురావాలని నాసా విశ్వ ప్రయత్నాలు చేసింది. ప్రతిసారి ఏదో ఒక ఆటంకం ఏర్పడి.. పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక.. సునీతా విలియమ్స్, విల్మోర్‌ని.. భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను.. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. దాంతో.. వారి రాకపై ఓ క్లారిటీ వచ్చింది. మార్చి 19న నాసా క్రూ-10 మిషన్ ద్వారా.. వాళ్లిద్దరూ తిరిగి భూమికి వచ్చారు.9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఎన్నో అనుమానాలని పటాపంచలు చేస్తూ.. సునీత, విల్మోర్ భూమిపై కాలు మోపనున్నారు. సునీతా విలియమ్స్ భారతీయ మూలాలున్న మహిళ. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి ఉర్సులిన్ స్లోవేనియన్ మహిళ. సునీత అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. కానీ.. ఆవిడ గతంలో ఎప్పుడూ ఇన్ని రోజుల పాటు అంతరిక్షంలో ఉండలేదు. ఇప్పుడు ఆవిడ క్షేమంగా భూమిపైకి తిరిగి రావాలని అంతా కోరుకుంటున్నారు.

ఎంత ఎత్తుకు ఎదిగినా.. మూలాల్ని మర్చిపోవద్దంటారు. ఈ విషయంలో.. సునీత విలియమ్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. భారతీయ మూలాలున్న ఆమె.. మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను మర్చిపోలేదు. అంతరిక్షంలోకి వెళ్లినా.. భారతీయత గొప్పదనాన్ని చాటారు. ఇండియన్ యూత్‌కు.. స్ఫూర్తిగా నిలిచారు.అమెరికాలో పుట్టి పెరిగినా.. సునీతా విలియమ్స్ ఎప్పుడూ తన సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోలేదు. ప్రతి మిషన్‌లో.. ఆమె తన భారతీయతని చాటే ప్రయత్నం చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి భగవద్గీతను తీసుకెళ్లినా.. స్పేస్‌లోనే దీపావళిని జరుపుకున్నా.. ఆమె తన భారతీయ వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని.. అనేక విధాలు ప్రదర్శించారు. బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు.. సమోసాలను తీసుకెళ్లారు.తనకెంతో ఇష్టమైన భారతీయ వంటకాల పట్ల.. ఆమెకున్న ప్రేమను వ్యక్తం చేశారు. అంతరిక్షంలో సునీతకు మరపురాని అనుభవం ఏదైనా ఉందంటే.. స్పేస్ స్టేషన్‌లో దీపావళి జరుపుకోవడమే. భారత్ నుంచి వలసెల్లిన తన తండ్రిని గుర్తు చేసుకుంటూ.. కనెక్షన్ ఎంత గొప్పదో అందరికీ అర్థమైంది. సాంస్కృతిక మూలాల్ని.. ఆమె ఎప్పటికీ మర్చిపోదనే విషయం.. అప్పుడే తెలిసింది.సునీతా విలియమ్స్.. తన జీవితంలో ముఖ్యమైన మార్గదర్శకాలుగా ఉన్న భగవద్గీతని సైతం అంతరిక్షంలోకి తీసుకెళ్లారు.

# బ్యాడ్మింటన్ పోటీల్లో విజయం సాధించిన మంత్రి టీజీ భరత్





కర్నూలు స్పోర్ట్స్, మార్చి 18 (శ్రీ చక్ర ) : విజయవాడలో ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్-2025 ఘనంగా ప్రారంభమైంది. మొదటి రోజు ఇండోర్ స్టేడియంలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, పితాని సత్యనారాయణ టీంతో షటిల్ బ్యాడ్మింటన్ ఆడారు. డబుల్స్ బ్యాడ్మింటన్ అత్యంత ఆసక్తికరంగా సాగింది. చివరకు15-10 పాయింట్లతో మంత్రి టీజీ భరత్, ప్రత్తిపాటి పుల్లారావు టీమ్ విజయం సాధించారు. అనంతరం సింగిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భాగంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుతో కలిసి మంత్రి టీజీ భరత్ బ్యాడ్మింటన్ ఆడారు. 21-10 తేడాతో ఆర్.ఆర్.ఆర్ పై మంత్రి టీజీ భరత్ విజయం సాధించారు.

# రేవంత్ ధైర్యం ఏమిటీ

హైదరాబాద్, మార్చి 18 కొన్ని సందర్భాల్లో రాహుల్ గాంధీ ? రేవంత్ రెడ్డికి కాస్త గ్యాప్ ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ.. మిగతా సందర్భాల్లో పాలు, పంచదార లాగే సాగిపోతోంది. పార్టీపై రేవంత్ రెడ్డి ఒకరకంగా పూర్తిస్థాయిలో పట్టు సాధించారని చెప్పవచ్చు. కొన్ని శాఖల మీద మాత్రం ఇప్పటికి.. ఇద్దరు ముగ్గురు మంత్రుల మీద కూడా రేవంత్ రెడ్డి పెత్తనం సాధించలేకపోతున్నారు. ఇది ఒకరకంగా ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నప్పటికీ.. అధిష్టానం ఒత్తిడి వల్లే ఇదంతా జరుగుతోందని సమాచారం.. ఇక రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా దాదాపు ఏడాది పరిపాలనను పూర్తిచేసుకున్నారు. విజయవంతంగా రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పథకాల విషయంలో కొన్ని అమలు చేస్తున్నప్పటికీ.. మిగతా వాటికి సంబంధించి అమలు అంతంతమాత్రమే జరుగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వంపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆరోపణలు చేస్తోంది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ఇప్పుడు అమలు చేయడంలో విఫలమవుతున్నారని మండిపడుతోంది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు సంవత్సరాల నుంచి పరిపాలన సాగించలేరని.. వచ్చేసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా శనివారం స్పష్టత ఇచ్చారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వచ్చేసారి జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని.. తను ముఖ్యమంత్రి అవుతానని నిండు శాసనసభ వేదికగా ప్రకటించారు.

# అసెంబ్లీలో ఏం జరగబోతోంది...


హైదరాబాద్, మార్చి 18, (న్యూస్ పల్స్) కేసీఆర్ పాపాల చిట్టా అంతా బయటపెడుతారా. ఇది ఇంటర్వెల్ మాత్రమేనని 19, 20 తేదీల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు. ఇక అప్పు వద్దు అప్పు చేసి పప్పుకూడా కూడా వద్దంటున్నారు సీఎం. ఆదాయం పెంచి పేదలకు పంచాలన్న ఆలోచనతోనే ఉన్నామని, అబద్ధాల పునాదులపై పాలన నడిపించదలుచుకోలేదంటున్నారు. . కౌంటర్ ఎటాక్ చేస్తానంటున్నారు. రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపిస్తానంటున్నారు. లెక్కలతో సహా వస్తానంటున్నారు. లెక్క తేల్చేస్తానంటున్నారు. సభలోనే తేల్చుకుందామంటున్నారు. నిజానిజాలు బయటపెడుదామంటున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో పాపాల చిట్టా విప్పుతానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో ఏం జరుగుతోంది? ఎలా డీకోడ్ చేస్తారన్న ఉత్కంఠ రాజకీయవర్గాల్లో పెరుగుతోంది.ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేస్తే చాలా మంది అదే నిజం అనుకుంటారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై ప్రభుత్వం ఇదే అభిప్రాయంతో ఉంది. అసత్యాలను, అర్ధ సత్యాలను తిప్పికొట్టేందుకు మాస్టర్ ప్లాన్ తో ఉంది. ఏ పని మొదలు పెట్టినా అందులో ఏదో ఒకటి తప్పు పట్టడం, తప్పు జరగకముందే జరుగుతాయని ప్రచారాలు చేయడాన్ని సీఎం రేవంత్ సీరియస్ గా తీసుకున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో, బయట ఇదే ఇష్యూను ప్రస్తావిస్తున్నారు. అందరి లెక్కలు ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ లెక్కలన్నీ సభలోనే తేల్చేస్తానంటున్నారు. పంటలు ఎండిపోతున్నాయని, 15 నెలల్లోనే విపరీతంగా అప్పులు చేశారని, మూసీ పునరుజ్జీవం పేరుతో దోపిడీకి తెరలేపుతున్నారని, ఫ్యూచర్ సిటీలో పేరుతో భూపందేరం నడుస్తోందని, ఒక్కటేమిటి ఇలా ఎన్నో అంశాలపై విపరీతంగా ప్రచారాలు చేస్తున్న పరిస్థితి. వీటికి ఎప్పటికప్పుడు కౌంటర్లు ఇస్తున్నా.. ప్రతిపక్షానికి డోస్ సరిపోవడం లేదని అధికార పక్షం అనుకుంటోంది. ఎగ్జాంపుల్ సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్లే రబీ సాగు పెరిగిందని, గత రబీకన్నా ఎక్కువ సాగైందని వివరించాల్సిన పరిస్థితి. రబీలో 35 లక్షల ఎకరాల్లో వరి సాగైతే, ఈసారి 55 లక్షల ఎకరాలు సాగైందని చెబుతున్నారు. ప్రతి ప్రశ్నకు, ఆరోపణలకు ఓపికంగా సమాధానం, వివరణ ఇచ్చుకుంటూ ముందుకెళ్తున్నారు అధికార



పార్టీ నేతలు. అయితే ఇలాగే వదిలేస్తే మ్యాటర్ చాలా దూరం వెళ్తుందనుకుంటున్నారు. అందుకే అన్నిటికీ ఒకేసారి చెక్ పెట్టేలా రంగం రెడీ చేశారంటున్నారు.నిజానికి ప్రధాన ప్రతిపక్ష నేత అంటే బాధ్యత బాగానే ఉంటుంది. సభలోపల, బయట చాలానే వర్క్ ఉంటుంది. ప్రజా సమస్యలను ప్రస్తావించడం, ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు, సూచనలు చేయడం ఇలాంటి పరిస్థితి. సీన్ కట్ చేస్తే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ మాత్రం మళ్లీ ఫాంహౌజ్ కే పరిమితం అవుతున్నారు. బయటకు రావడం లేదు. ఇటీవల అసెంబ్లీకి ఒక్కరోజు హాజరై వెళ్లిపోయారు. అనర్హత వేటు పడకుండా జస్ట్ అటెండెన్స్ వేయించుకున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ సభలో లేటెస్ట్ గా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూనే కేసీఆర్ అసెంబ్లీకి గత 15 నెలల్లో కేవలం రెండు రోజులే వచ్చి అటెండెన్స్ వేయించుని వెళ్లారన్నారు.ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ 57 లక్షల 84 వేల 124 రూపాయలు జీతభత్యాలు తీసుకున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోం, వర్క్ ఫ్రమ్ ఫామ్ హౌస్ వంటిది ఏమైనా ఉందా? అని కౌంటర్ ఇచ్చారు.నిజానికి కేసీఆర్ ను అసెంబ్లీకి రప్పించాలని హైకోర్టులో పిల్ కూడా దాఖలైంది. ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలకు దూరంగా ఉండడం కరెక్ట్ కాదని, ఆయన్ను సభకు వచ్చేలా చూడాలంటూ ఇటీవలే పిటిషన్ వేశారు. ఇంకోవైపు 15 నెలల నుంచి కేసీఆర్ కు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని.. దాంతో ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని కాంగ్రెస్ నేతలు స్పీకర్ ను కలిసి కంప్లైంట్ కూడా ఇచ్చారు.అప్పులు భారీగా చేస్తున్నారన్న ప్రచారాలకు సీఎం రేవంత్ ఘాటుగానే రియాక్షన్ ఇచ్చారు. ఖుల్లం ఖుల్లాగా క్లారిఫై చేశారు. అటు ప్రతిపక్ష నేత కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులపైనా కౌంటర్ ఇచ్చారు. మరి రెండ్రోజుల్లో సీఎం సభలో ఏం తేల్చబోతున్నారు? ఆస్తుల లెక్కల్ని డీకోడ్ చేస్తారా? సీఎం బయటపెట్టబోయే కేసీఆర్ పాపాల చిట్టా ఏంటి? బీఆర్ఎస్ ను కౌంటర్లకు ఫుల్ స్టాప్ ఎలా పెట్టించబోతున్నారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది.ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పిన సీఎం రేవంత్.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి చెల్లించిన వడ్డీలతో సహా లెక్కలు క్లియర్ కట్ గా చెప్పేశారు. 2023 డిసెంబర్ 1 నాటికి అప్పులు 6,69,257 కోట్ల అప్పులు, చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 40,154 కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులు 1,09,740 కోట్లు ఉన్నాయన్నారు. ఇవన్నీ కలిపితే మొత్తం అప్పులు 8,19,151 కోట్లు అయ్యాయన్నారు. ఇక తమ ప్రభుత్వం 1,53,359 కోట్ల అప్పులు చేసిందని, ఇందులో కేసీఆర్ చేసిపెట్టిన అప్పుకు 15 నెలల్లో చెల్లించింది 88,591 కోట్లు, వడ్డీలకు 64,768 వేల కోట్లు ఇచ్చామన్నారు. ఇవన్నీ పోతే తమ ప్రభుత్వం చేసిన అప్పు 4,682 కోట్లు మాత్రమే అని క్లారిఫికేషన్ ఇచ్చారు.సీఎం పదేపదే ఢిల్లీ వెళ్తున్నారంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. వాటికి కూడా సీఎం గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 15 నెలల్లో 32 సార్లు ఢిల్లీకి వెళ్లి మూడుసార్లు ప్రధాన మంత్రిని కలవడాన్ని గుర్తు చేస్తున్నారు. అటు ఫామ్ హౌస్ లో క్యాప్సికం పండిస్తే ఎకరాకు కోటి రూపాయల ఆదాయం వస్తుంటే.. అదే ఫార్ములా రైతులు, యూత్ కు చెప్పాలని సవాల్ చేస్తున్నారు సీఎం.తెలంగాణ ఆదాయాన్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామంటున్నారు సీఎంసో గ్రౌండ్ క్లియర్ గా ఉంది. మ్యాటర్ రెడీగా ఉంది. ఇప్పుడు వచ్చింది ఇంటర్వెల్ మాత్రమే. పిక్చర్ అబీ బాకీ హై అంటున్నారు సీఎం. కేసీఆర్ ఆస్తుల చిట్టాను బయటికి తెస్తారా? గత పదేళ్ల పాలనలో జరిగినవి మరింతగా సాక్షాలతో బయటపెడుతారా? మరి 19, 20 తేదీల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# రేవంత్ ఆగ్రహం వెనుక... ఏంటీ

హైదరాబాద్, మార్చి 18, (న్యూస్ పల్స్) మీ జర్నలిస్టు సంఘాలను నేను అడుగుతా ఉన్న. ఎవరు జర్నలిస్టో మీరే చెప్పండి. జాబితాలు తయారు చేయండి. ప్రభుత్వానికి అందించండి. మీ జాబితాలో లేని వ్యక్తులు ఎవరైనా జర్నలిస్టులమని చెబితే కఠిన చర్యలు తీసుకుంటాం. బట్టలిప్పి నడిబజార్లో నిలబెడతాం" ఇవీ శనివారం నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు.అధికారాన్ని కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాను మరింతగా బలోపేతం చేసింది. మెజారిటీ యూట్యూబ్ ఛానల్స్ ను భారత రాష్ట్ర సమితి హైర్ చేసుకుంది. పలు వెబ్ సైట్ లను కూడా నిర్వహిస్తోంది. యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలను ప్రసారం చేస్తున్నాయి. అయితే ఇవి ఒక పరిధి వరకు ఉంటే బాగానే ఉండేది. కానీ జర్నలిజ ముసుగులో.. ఒక పార్టీకి డబ్బా కొట్టుకుంటూ.. చేస్తున్న వ్యవహారం ఏవగింపుగా మారింది. ఫలితంగా సోషల్ మీడియాను నియంత్రించాలనే డిమాండ్ తెరపైకి వస్తోందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ వరంగల్ సభలో వేగంగా మీడియాను తొక్కేస్తా అని మాటలు మాట్లాడారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అసలు జర్నలిస్టులు ఎవరో చెప్పాలని జర్నలిస్టు సంఘాలను




అడుగుతున్నారు. దీనిని బట్టి పాత్రికేయం ముసుగులో ఎంతటి విద్వేషం ప్రసారం అవుతుందో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే అధికారంలో ఉన్న వాళ్లకు ఈ నొప్పి తీవ్రత తెలియడంతో వారు స్వరం పెంచుతున్నారు. గతంలో కేసీఆర్.. ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యక్తులు మాత్రమే మారారు..మీడియాకు లక్ష్మణ రేఖ కచ్చితంగా ఉండాలి. ఇటీవల మోహన్ బాబు కుటుంబంలో జరిగిన వివాదంలో పాత్రికేయులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. జల్ పల్లి లో మోహన్ బాబు ఇంటి గేట్లు తీయడమే ఆలస్యం.. వెంటనే లోపలికి వెళ్లిపోయారు. దీంతో మోహన్ బాబు విచక్షణ కోల్పోయి ఓ విలేకరిని కొట్టాడు. ఈ విషయంలో మోహన్ బాబును సమర్థించడం లేదు.. అలాగని విలేకరిని వెనకేసుకు రావడం లేదు. ఆ విలేఖరి వార్త ముసుగులో ఒక సెలబ్రిటీ వ్యక్తిగత జీవితాన్ని బయటపెట్టాలని చూడడం అత్యంత దారుణం. ఎందుకంటే ఎవరికైనా సరే ఒక వ్యక్తిగత జీవితం అంటూ ఉంటుంది. అందులోకి ప్రవేశిస్తామంటే బయట వ్యక్తులకు ఇలాంటి సన్మానమే జరుగుతుంది. అది మోహన్ బాబు కావచ్చు.. కెసిఆర్ కావచ్చు.. రేవంత్ రెడ్డి కావచ్చు.. సోషల్ మీడియా ఉన్మాదం వల్ల పడుతున్న బాధ వారికి మాత్రమే తెలుసు. అయితే ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా.. అధికార పక్షంలో ఉన్నప్పుడు మరొక విధంగా వారు వ్యవహరించడమే విధి వై చిత్రి. ఇప్పుడిక సోషల్ మీడియాను సాధ్యం కాదు. ఎందుకంటే భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం ఒకరకంగా హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది. అలాంటప్పుడు కోరలు చాచిన సోషల్ మీడియాలో మార్పులు తీసుకురావడం పైనే ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. ఇక జర్నలిస్ట్ ను ప్రభుత్వం గుర్తించే విషయంలోనూ అనేక నిబంధనలు ఈసారి తెరపైకి రావచ్చు. ఎందుకంటే శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అంత పదునుగా ఉన్నాయి మరి. దీనిపై విధి విధానాలు చర్చించడానికి త్వరలోనే ముఖ్యమంత్రి జర్నలిస్టు సంఘాల పెద్దలతో భేటీ అయ్యే అవకాశం కొట్టి పారెయ్యలేనిది.

## నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన విష్ణువర్ధన్ రెడ్డి





కర్నూలు, మార్చి 18 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా కర్నూలు టౌన్ జోరాపురం 18వ వార్డులోని అస్లాం భాష ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం సోదరులకు పది లక్షల రూపాయలతో 1500 మందికి రంజాన్ తోఫా టిడిపి సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదిగా మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అస్లాం భాష లాగ అందరు ఉన్నతంగా ఆలోచించి నిరుపేదలకు సహాయం చెయ్యడం చాలా మంచి ఆలోచన అని వారు అన్నారు. ప్రతి సంవత్సరం 1500 నుంచి 2000 మంది నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా వారికి పండుగ సరుకులు కిట్ అందిస్తారని తెలిపారు. అలాగే మరి కొందరికి నగదు రూపంలో కూడా అందిస్తారని తెలిపారు. రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలతో జరుపుకొని పండుగ రోజుఅందరు సంతోషంగా జరుపుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో శబ్బీర్,మహమ్మద్ ఇషాక్, మున్నా, షఫీ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన విష్ణువర్ధన్ రెడ్డి





కర్నూలు, మార్చి 18 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా కర్నూలు టౌన్ జోరాపురం 18వ వార్డులోని అస్లాం భాష ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం సోదరులకు పది లక్షల రూపాయలతో 1500 మందికి రంజాన్ తోఫా టిడిపి సీనియర్ నాయకులు డి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదిగా మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అస్లాం భాష లాగ అందరు ఉన్నతంగా ఆలోచించి నిరుపేదలకు సహాయం చెయ్యడం చాలా మంచి ఆలోచన అని వారు అన్నారు. ప్రతి సంవత్సరం 1500నుంచి2000మందినిరుపేదముస్లింలకురంజాన్పండుగ సందర్భంగా వారికి పండుగ సరుకులు కిట్ అందిస్తారని తెలిపారు. అలాగే మరి కొందరికి నగదు రూపంలో కూడా అందిస్తారని తెలిపారు. రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలతో జరుపుకొని పండుగ రోజుఅందరుసంతోషంగా జరుపుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో శబ్బీర్,మహమ్మద్ ఇషాక్, మున్నా, షఫీ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యత ప్రమాణాలపై కమిషనర్ ఆరా

కర్నూలు, మార్చి 18 (శ్రీచక్ర): నగరంలోని అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత ప్రమానాలపై నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రజలను ఆరా తీశారు. మంగళవారం కలెక్టరేట్, పాతబస్తీలోని అన్న క్యాంటీన్లను కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. అల్పాహారం చేయడానికి వచ్చిన ప్రజలను కమిషనర్ అప్యాయంగా పలకరించి, అల్పాహార రుచిని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ల వద్ద భోజన సమయం కన్నా ముందే స్వచ్ఛత పనులు చేపట్టాలని, ఆహార నాణ్యత విషయంలో రాజీ పడొద్దని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. తప్పనిసరిగా మెనూ పాటించాలని, సమయం ముగిసేవరకు కారం అందించాలని పేర్కొన్నారు.



## జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది





కర్నూల్ లీగల్, మార్చి 18 (శ్రీ చక్ర ) : కర్నూలు పురుషుల కేంద్ర కారాగారము, మహిళ కారాగారాలను జిల్లాప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్ది, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రిలు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. జైలులలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని అన్నారు. ఖైధిలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం పట్ల తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.కొందరు ఖైదిలు బెయిల్ మంజురైనా జామిను దారులు లేక జైలు లో ఉన్నామని జిల్లా జడ్జి గారికి తెలుపగ వారి కేసులను విచారించి బెయిల్ మంజురుకొరకు తగిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించకపోతే 'దుకాణాలు సీజ్

**గృహాలకు తాగునీటి కొళాయి కనెక్షన్లు కట్**
**వంద శాతం పన్నులు వసూలుకు యాక్షన్ ప్లాన్**
**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ వెల్లడి**




శ్రీచక్ర హాస్పిటల్లో బ్యానర్లు, ప్లకార్డులతో నిరసనకర్నూలు, మార్చి 18 (శ్రీచక్ర): నగరపాలక సంస్థకు సంబంధించి ఆస్తి పన్ను, కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను త్వరితగతిన చెల్లించకపోతే వాణిజ్య సముదాయాల దుకాణాలను సీజ్ చేస్తామని, గృహాలకు తాగునీటి కొళాయి కనెక్షన్లను కట్ చేస్తామని, నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, గృహ, వాణిజ్య దుకాణాల యజమానులను హెచ్చరించారు. చెన్నమ్మ సర్కిల్ సమీపంలోని శ్రీచక్ర హాస్పిటల్, నగరపాలకకు రూ. 6.58 లక్షలు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించేందుకు జాప్యం చేస్తుండటంతో, మంగళవారం అదనపు కమిషనర్ అధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది ఆసుపత్రిలో బ్యానర్లు ప్లకార్డులతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఆస్తి, వ్యాపార వాణిజ్య దుకాణాలు, సముదాయాలు కలిగిన ప్రతి పౌరుడు నగరపాలకకు సకాలంలో బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలని, ఇందులో నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదన్నారు. స్థానిక ప్రభుత్వం నగరపాలకకు పన్నుల రూపంలో వచ్చిన నిధులతోనే నగరంలో మౌలిక వసతులను కల్పిం చడం సాధ్యం అవుతుందన్నారు. బకాయిదారులు పన్నులు త్వరితగతిన చెల్లించకపోతే, ఏ నోటీసు జారీ చేయకుండా దుకాణాలను సీజ్ చేస్తామని, గృహాలకు మంచినీటి కుళాయి కనెక్షన్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల బకాయిదారులు, వాణిజ్య సముదాయ దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ రుసుమును వెంటనే చెల్లించవలసిందిగా సూచించారు. మొండి బకాయిలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, పన్నులను వంద శాతం వసూలుకు యాక్షన్ ప్లాన్ రూపొందించామన్నారు. నగర ప్రజలు పన్నులను జాప్యం చేయకుండా, సత్వరమే పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అదనపు కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, రెవెన్యూ ఇంస్పెక్టర్లు జి.ఎం. శ్రీకాంత్, సచివాలయ అడ్మిన్లు, తదితరులు పాల్గొన్నారు.


## ఆర్డబ్ల్యూఎస్ ఏఈ , పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం



మంత్రాలయం ,మార్చి 18, (శ్రీచక్ర) : మంత్రాలయం మండలం కల్లుదేవకుంట గ్రామంలో గత 20 రోజులుగా త్రాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో గ్రామస్తులు రోడ్డు పై మంగళవారం సుమారు మూడు గంటలు పాటు బైఠాయించారు. ఈ సమాచారం అందుకున్న ఆర్డబ్ల్యుఎస్ ఈఈ పద్మజా కల్లుదేవకుంట గ్రామాన్ని సందర్శించారు. అనంతరం గ్రామస్తులు , అధికారులతో సమావేశం నిర్వహించారు. గత 20 రోజులు గా నీటి సరఫరా బంద్ అయిందని గ్రామస్తులు ఆమె దృష్టి తీసుకువెళ్ళాగ ఎందుకు నీటి సరఫరా బంద్ అయిందని ఆర్డబ్ల్యూఎస్ డీఈ మోహినుద్దీన్, మండల ఏఈ వెంకటరమణ , పంచాయతీ సెక్రటరీ మహేష్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 20 రోజులుగా నీటి సరఫరా బంద్ తే మా దృష్టికి ఎందుకు ఈ సమస్యను తీసుకురాలేదని మండిపడ్డారు.ప్రతి గ్రామానికి ఎన్ని గంటలు తాగునీరు వదులుతున్నారని ఏఈ , కాంట్రాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. పాత పైపులైన్ కావడంతో లీకేజీలు అవుతున్నాయని అందువల్ల తాగునీటి సమస్య ఏర్పడుతుందని మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ, కాంట్రాక్టర్లు భీమయ్య వివరించారు.ఇలాంటివి మరోసారి పునార్వృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఒక నెల గడువు లోపల మీ గ్రామ తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని గ్రామస్తులకు చెప్పారు. వేసవి కాలంలో నీటీ ఎద్దడి లేకుండా చూడాలని సంబందిత అధికారులకు హెచ్చరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ రవి , సిఐ రామానుజులు , ఎస్ఐ శివాంజుల్ , మంత్రాలయం గ్రామ సర్పంచ్ భీమయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సుయతీంద్ర తీర్థుల పూర్వారాధన

మంత్రాలయం, మార్చి 18,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ సుయతీంద్ర తీర్థుల పూర్వారాధన మహోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, 12వ మహా సమారాధన వేడుకలలో భాగంగా, మొదటి రోజు పూర్వారాధన వేడుకలను పురస్కరించుకుని, సుయతీంద్ర తీర్థుల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా సమారాధన సందర్భంగా యాగ శాలలో సుయతీంద్ర తీర్థుల చిత్ర పటాన్నికి ప్రత్యేక పూజలు, జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవ వేడుకలను ప్రారంభించారు. సుయతీంద్ర తీర్థుల సమారాధన సందర్భంగా రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా మూలరాములకు ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాలతో అభిషేకాలు పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. ఉత్సవాలు తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు . భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ ను దర్శించుకొని , రాఘవేంద్ర స్వామి బృందావనని దర్శించుకున్నారు. పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థులు భక్తులకు ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మఠం అధికారులు , భక్తులు పాల్గొన్నారు.



## జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మార్చి, 18 (శ్రీచక్ర): జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.. ముఖ్యంగా యూనివర్సిటీలు, మెడికల్ కళాశాలలు, ఇతర కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగం లేకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటివి ఏవైనా జరుగుతుంటే దాచి పెట్టవద్దని, విద్యార్థుల భవిష్యత్తు కు సంబంధించిన అంశమని, వెంటనే పోలీస్ కు సమాచారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రతి పాఠశాల, కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, టోల్ ఫ్రీ నంబర్ వివరాలతో శాశ్వతంగా ఉండే విధంగా హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు...పొలాల్లో గంజాయి సాగు గురించి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వీఆర్వో ల ద్వారా సమాచారం తీసుకుని పోలీసు శాఖకు అందించాలని ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు..ఎక్సైజ్, అటవీ శాఖల అధికారులు కూడా గంజాయి సాగు, మత్తు పదార్థాల వినియోగం పట్ల నిఘా ఉంచాలని ప్రాంతాల్లో కూడా గంజాయి సాగుపై నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, ర్యాలీలు, ప్రతిజ్ఞ ల ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీఈవో ను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను కూడా రూపొందించుకోవాలని ఎస్పీ డిఈఓ కు సూచించారు. మిరప పంట మధ్యలో గంజాయి సాగు చేసే అవకాశం ఉన్నందున వ్యవసాయ శాఖ వారు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు గంజాయి సాగు చట్టపరంగా నేరం అనే విషయం పూర్తిగా అర్థమయ్యేలా వివరించాలని ఎస్పీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. కర్నూలు నగరంలో ఉన్న వార్డు సెక్రటేరియట్ లు వచ్చే ఫిర్యాదులను పోలీస్ శాఖకు అందించేలా అడ్మిన్ సెక్రటరీకి తగిన ఆదేశాలు జారీ చేయాలని ఎస్పీ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. బస్సులు, రైళ్ళ ద్వారా వీటి రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ అంశంపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి పేర్కొన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు మున్సిపల్ కమిషనర్ ఆర్జీవి కృష్ణ, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు సివిల్ ఇంజనీరింగ్ శిక్షణ ఎంతగానో దోహదపడుతుంది!

భీమవరం మార్చి 18( శ్రీ చక్ర): దేశంలో మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా రోడ్డు వర్క్ నెట్వర్క్ సిస్టమ్ మెరుగుపరచాలంటే సివిల్ ఇంజనీర్లు మరింతగా అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కేంద్ర ప్రభుత్వ సంస్థ సిఎస్ఐఆర్ సి ఆర్ ఆర్ ఐ (సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్) డైరెక్టర్ డాక్టర్ మనోరంజన్ పరిడా పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బి అప్లికేషన్ ఆఫ్ జియో సింథటిక్స ఇన్ రోడ్ర్న్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ అనే అంశంపై ఐదు రోజులపాటు జరిగే శిక్షణను డాక్టర్ ఫరీదా మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ టి వంశీ నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మనోరంజన్ పరిడా మాట్లాడుతూ సింథటిక్ రోడ్డు నిర్మాణం గురించి వివిధ డాక్యుమెంట్లను అధ్యయనం చేయాలని నొక్కి చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాల స్థాయిలు ట్రాన్స్పోర్టేషన్ విభాగములు కావలసిన సాంకేతికత సదుపాయాలు సి ఆర్ ఆర్ ఐ ల్యాబ్ కల్పిస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో వెయ్యి మంది విద్యార్థులకు శిక్షణ అందించాలని లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణ పొంది నైపుణ్యం ప్రదర్శించిన వారిలో 10 శాతం మందికి ఇంటర్న్ షిప్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఏడాదికి 150 మందికి అవకాశం ఉంటుందని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఢిల్లీలో ఉన్న సి ఆర్ ఆర్ ఐ సెంటర్ ను సివిల్ ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ కూడా పరిశీలించాలని కోరారు. చీఫ్ సైంటిస్ట్ అండ్





ప్రాజెక్టు లీడర్ సి ఎస్ ఐ ఆర్-సి ఆర్ ఆర్ ఐ డాక్టర్ పి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ నిరంతరం అధ్యయనం చేస్తే వినూత్నంగా మరిన్ని నిర్మాణాలు చేపట్టవచ్చునని అన్నారు. ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ డిజైన్ అంశాలలో శ్రద్ధ తీసుకోవడం వలన బడ్జెట్ నియంత్రణలో ఉంటుందన్నారు. చీఫ్ సైంటిస్ట్ అండ్ హెడ్( జి టీ ఈ) డాక్టర్ కన్వర్సింగ్ మాట్లాడుతూ గ్రౌండ్ ఫౌండేషన్ లో చాలా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు అశ్రద్ధ వలన చాలా నష్టాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. చీఫ్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఐ ఎల్ టి డాక్టర్ కైత రవీందర్ మాట్లాడుతూ సి ఆర్ ఆర్ ఐ విభాగంలో ఏడు పరిశోధన కేంద్రాలు ఉన్నాయని, దాని ద్వారా 20 వరకు ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రోగ్రాం లో పాస్ అయితే సర్టిఫికేషన్ కూడా ఉంటుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, పాలకవర్గం సభ్యులు సాగి సత్య ప్రతీక్ వర్మ ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ శ్రీ బాల మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుండి సివిల్ ఇంజనీరింగ్ నకు అధిక ప్రాధాన్యకిస్తున్నట్లు చెప్పారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వంశీ నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సిఎస్ఐఆర్-సి ఆర్ ఆర్ ఐ (సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్), న్యూఢిల్లీ, నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్ మిషన్ (ఎన్ టి టి యం), మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా ఐదు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. సుమారు నూటికి 120 మంది సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు సెక్షన్లో పాల్గొంటున్నారు

## నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ సభ్యులు తనిఖీలు




రామచంద్రపురం , మార్చి 18(శ్రీచక్ర)నేషనల్ క్వాలిటీ ఆసూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ సభ్యులు మంగళవారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోట హరిజన పేట రామచంద్రపురం సందర్శించినారు. తమిళనాడు రాష్ట్రం నుంచి, డాక్టర్ వనిత, గుజరాత్ రాష్ట్రం నుండి డాక్టర్ పార్థివ్ షా లు వచ్చి హాస్పటల్లో రోగులకు అందిస్తున్న సేవలను తనిఖీ చేశారు. మెటర్నిటీ హెల్త్, చైల్డ్ హెల్త్, ఫ్యామిలీ ప్లానింగ్, అంటువ్యాధులు, లేబరేటరీ, ఫార్మసీ, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు మొదలగు సేవలను అడిగి, రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు . గర్భిణీలకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్సల్టెంట్ సునీత , డాక్టర్ హరీష్ , డాక్టర్ హేమ సుధీర్ , డాక్టర్ ప్రియాంక ,డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సూపర్వైజర్ ఇందిర , ఓపి స్టాఫ్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలి

**మున్సిపల్ చైర్మన్ కు బీజేపీ శ్రేణులు వినతి.**





రామచంద్రపురం, మార్చి 18(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణ పుర ప్రజలకు స్వచ్ఛ మైన త్రాగునీరు అందించి రోగాలబారిన పడకుండా చూడాలని పలువురు బిజెపి శ్రేణులు మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీ దేవిని కోరారు. ఈమేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె చాంబర్లో కలిసి మంచినీటి పరిస్థితి సరిగా లేని విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళి ప్రస్తుతం సరఫరా చేస్తున్న వాటర్ నమోనాలు చూపించి పట్టణంలో మంచినీటి సరఫరా దుస్థితిని వివరించారు .వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఆటంకం లేకుండా త్రాగునీరు సరఫరా చేయాలని కోరారు.అలాగే 13వ వార్డులో రోడ్డు,డ్రైనేజీల నిర్మాణానికి తగిన ఏర్పాట్లు చేసి పూర్తి చేయాలని ఈసందర్భంగా కోరారు.ఇదే పరిస్థితిని అక్కడికి వచ్చిన ఉన్నత అధికారులకు సైతం వివరించి మంచినీటి నమూనాలు చూపించారు.ఈ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలని తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈసందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సలాది సతీష్ నాయుడు ,కొట్టువాడ హరిబాబు ,కొట్టువాడ అప్పాజీ ,తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ సభ్యులు తనిఖీలు

రామచంద్రపురం , మార్చి 18(శ్రీచక్ర)నేషనల్ క్వాలిటీ ఆసూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ సభ్యులు మంగళవారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోట హరిజన పేట రామచంద్రపురం సందర్శించినారు. తమిళనాడు రాష్ట్రం నుంచి, డాక్టర్ వనిత, గుజరాత్ రాష్ట్రం నుండి డాక్టర్ పార్థివ్ షా లు వచ్చి హాస్పటల్లో రోగులకు అందిస్తున్న సేవలను తనిఖీ చేశారు. మెటర్నిటీ హెల్త్, చైల్డ్ హెల్త్, ఫ్యామిలీ ప్లానింగ్, అంటువ్యాధులు, లేబరేటరీ, ఫార్మసీ, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు మొదలగు సేవలను అడిగి, రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు . గర్భిణీలకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్సల్టెంట్ సునీత , డాక్టర్ హరీష్ , డాక్టర్ హేమ సుధీర్ , డాక్టర్ ప్రియాంక ,డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సూపర్వైజర్ ఇందిర , ఓపి స్టాఫ్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.




## తాగునీటి కోసం రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు

**-20రోజుల నుంచి నీళ్ళు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన**
**-గ్రామంలో కనిపించని గ్రామ సర్పంచ్-పట్టించుకొని అధికారులు**
**-భారీ గా నిలిచిన వాహనాలు**



మంత్రాలయం , మార్చి 18, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామస్తులు మంగళవారం తాగునీటి కోసం రోడ్డు పై బైఠాయించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ మా గ్రామానికి 20 రోజుల నుంచి నీళ్లు రావడం లేదని ఎన్నిసార్లు ఆర్ డ్యూయస్ , ఎంపిడిఓ , పంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదన్నారు. గ్రామాల్లో ఎవరైనా చనిపోయి అంత్యక్రియలు చేసి వచ్చిన తరువాత కాళ్ళు ముఖం కడుకోవడాని కూడా గుక్కెడు నీళ్లు ఇవ్వాలేమని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ సర్పంచ్ కూడా గ్రామంలో ఉండడం లేదని, ఆయన బళ్లారిలో ఉంటున్నారని ఇక్కడి సమస్యలను పట్టించుకోవటం లేదన్నారు.దీంతో ఎమ్మిగనూరు జాతీయ రహదారిపై దాదాపు 3గంటల వరకు ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డు పై ఆందోళన చేపట్టడంతో దాదాపు 2 కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మంత్రాలయం తహశీల్దార్ రవి , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు ఫోన్ ద్వారా సమస్య ను దృష్టి తీసుకువెళ్ళారు. సిఐ రామానుజులు , ఎస్ఐ శివాంజల్ గ్రామస్తులకు ఆందోళన విరమించాలని సర్ది చెప్పినా సమస్య పరిష్కరిచేంత వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని మహిళలు తెల్చి చెప్పారు. అలాగే గ్రామస్తులు మాత్రం ఆర్ డ్యూయస్ ఏఈ ఇక్కడి వచ్చి శాశ్వతంగా తాగునీటి సమస్య ను పరిష్కారిస్తామని హామి ఇస్తానే ధర్నా విరమింపజేస్తామని పోలీసులకు తెల్చి చెప్పారు. అనంతరం పోలీసులు , తహశీల్దార్ మండల ఆర్ డ్యూయస్ ఏఈ కి ఫోన్ ద్వారా తెలిపడంతో అక్కడి ఆర్ డ్యూయస్ ఏఈ వెంకట రమణ వచ్చి తాగునీరు అందిస్తామన్నారు. ప్రస్తుత తాగునీటి పైపులైన్ వేసి 40 సంవత్సరాలు అవుతుందని ,అందుకే పైపులు లీకేజీ కావడంతో తాగునీటి సమస్య ఏర్పడుతుందన్నారు . త్వరలో కొత్త పైపులైన్ వేసి శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తాత్కాలికంగా ట్యాంకర్ల తో నీటి సమస్యను పరిష్కరిస్తామనగా గ్రామస్తులు వద్దని తెల్చి చెప్పాశారు. గతంలోనే ట్యాంకర్ల తో నీరు సరఫరా చేస్తుండగా నీటి కోసం గొడవలు జరిగి కేసులు నమోదు చేశారని వారు వాపోయారు. తాగునీటి సమస్యను పరిష్కరిచకపోతే ఆందోళన లు చేపడుతామని గ్రామస్తులు అధికారులకు చెప్పారు. తో గ్రామస్తులు ఆందోళన విరమించారు

## ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మృతి



రామచంద్రపురం, మార్చి 18( శ్రీచక్ర)స్కూటీపై వెళుతున్న ఒక రిటైర్డ్ ఉద్యోగిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఘటన రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఈమేరకు మంగళవారం రామచంద్రపురం వి ఎస్ ఎం కాలేజీ సమీపంలో గల కె ఎస్ ఆర్ నగరకు చెందిన పల్లి జీవరత్నం ( 70) ఎస్బిఐ రిటైర్డ్ ఉద్యోగి యాక్టివా స్కూటర్పై వెళుతుండగా రామచంద్రపురం మార్కెట్ సెంటర్ వద్ద ఏలూరు డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ ఢీకొట్టడంతో రక్తపు మడుగులో ఉన్న వ్యక్తిని హుటాహుటిన రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ తరలించారు . అయితే అప్పటికే ఎక్కువ రక్తం పోవడంతో జీవరత్నం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

## భగవద్గీత ప్రపంచ సాహిత్యంలో సాటిలేని గ్రంథం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**
**మల్లాపురం నందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



గుడూరు, మార్చి 18 (శ్రీచక్ర): ప్రపంచ సాహిత్యంలో సాటిలేని గ్రంథం భగవద్గీత అని, శోకమయమైన జీవునికి శాశ్వతమైన ఉపశమనం కలిగిస్తుందని, కులమతాలకతీతంగా భగవద్గీతను అధ్యయనం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండలం, మల్లాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించేశారు. తదనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తదనంతరం స్థానిక భజన మండలిచే భజనలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ యం.భాగ్యమ్మ, యం.రాఘవేంద్రా రెడ్డి, బి.సోమేశ్వర రెడ్డి, అర్చకులు నంబి చెన్న కేశవులు, తిమ్మప్ప , భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉంది

**-ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామరాజు**

మంత్రాలయం, మార్చి 18(శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామరాజు పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఆయన మంగళవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమాన్ని, బ్రాహ్మణ కార్పొరేషన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు .కానీ కూటమి ప్రభుత్వం హామీలలో చెప్పిన విధంగానే బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. బ్రాహ్మణలకు ఇచ్చిన హామీల మేరకు బ్రాహ్మణ అర్చకులకు ధూప దీప నైవేద్యాలకు రూ. 5వేల నుంచి రూ. 10వేల పెంచిందని అలాగే, ఆలయ అర్చకులకు వేతనాలు రూ. 10 వేల నుంచి రూ. 15వేల వరకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అలాగే ,మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బ్రాహ్మణ సంక్షేమానికి రూ. 345 కోట్ల ను కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు .అలాగే 2014 ,19 మధ్య టిడిపి ప్రభుత్వం బ్రాహ్మణులకు అమలు చేసిన అత్యంత ప్రతిష్టాత్మకమైన గరుడ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం గరుడ పథకాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .అలాగే పేద బ్రాహ్మణులకు విదేశీ విద్యను దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం పై తీవ్రంగా విమర్శించారు. 2014, 19వ సంవత్సరంలో తెదేపా ప్రభుత్వం దాదాపు 300 మంది పేద విద్యార్థులకు విదేశీ విద్యను అమలు చేసిందని వైసిపి ప్రభుత్వం దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో , పేద విద్యార్థులంతా తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు విదేశీ విద్యను విద్యకు నిధులు మంజూరు చేయాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంకే నాగరాజు స్వామి, రామకృష్ణారావు తదితరులు.





# స్పోర్ట్స్ న్యూస్

# తొలి మ్యాచ్ కు ముందు కెప్టెన్లతో మీటింగ్ ఫిక్స్ చేసిన ఆ నిబంధనలపై చర్చలు?




భారత క్రికెట్ నియంత్రణ మండలి  ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) 2025 సీజన్ ప్రారంభానికి ముందు, అన్ని 10 ఫ్రాంచైజీల కెప్టెన్లు, మేనేజర్లకు ప్రత్యేక సమావేశం కోసం ఆహ్వాన పత్రాలను పంపింది. ఈ సమావేశం మార్చి 20న ముంబైలోని  ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుంది. సాధారణంగా, సీజన్ ప్రారంభానికి ముందు కెప్టెన్ల సమావేశం మొదటి మ్యాచ్ నిర్వహించే ప్రదేశంలో  నిర్వహించబడుతుంది. అయితే, ఈసారి ఃఅఅఎ ముంబైలోని తమ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశాన్ని నిర్వహించడానికి నిర్ణయించింది. ఈ సమావేశం సుమారు ఒక గంట పాటు కొనసాగుతుంది, ఇందులో కెప్టెన్లు మేనేజర్లు కొత్త సీజన్‌కు సంబంధించిన నియమాలు, మార్పులపై వివరాలు పొందుతారు. అనంతరం, స్పాన్సర్ కార్యక్రమాలు మరియు కెప్టెన్ల ఫోటోషూట్‌లు ముంబైలోని తాజ్ హోటల్‌లో నిర్వహించబడతాయి. ఈ సమావేశం ప్రధానంగా క్రికెట్ సంబంధిత నిబంధనలను చర్చించేందుకు, ఫ్రాంచైజీలతో సమన్వయాన్ని మెరుగుపరచేందుకు, మరియు కొత్త మార్పుల గురించి అవగాహన పెంచేందుకు ఉద్దేశించబడింది. ఃఅఅఎ ప్రతినిధులు, ఎఖఒ నిర్వాహకులు, మరియు ఇతర సంబంధిత అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సీజన్‌లో రెండు కొత్త కెప్టెన్లు తమ బాధ్యతలను చేపట్టనున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున అక్షర్ పటేల్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున రజత్ పటీదార కెప్టెన్లుగా నియమించబడ్డారు. మిగతా కెప్టెన్లు: ప్యాట్ కమిన్స్ (సన్‌రైజర్స్ హైదరాబాద్), అజింక్య రహానే (కోల్‌కతా నైట్ రైడర్స్), హార్దిక్ పాండ్యా (ముంబై ఇండియన్స్) రుతురాజ్ గైక్వాడ్ (చెన్నై సూపర్ కింగ్స్), రిషభ్ పంత్ (లక్నో సూపర్ జెయింట్స్), శ్రేయాస్ అయ్యర్ (పంజాబ్ కింగ్స్), సంజూ శాంసన్ (రాజస్థాన్ రాయల్స్), శుభ్‌మన్ గిల్ (గుజరాత్ టైటాన్స్)ఎఖఒ 2025 సీజన్ మార్చి 22న ప్రారంభమవుతుంది, తొలి మ్యాచ్ కోల్‌కతా నైట్ రైడర్స్ మరియు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు ముందు, ఃఅఅఎ గ్రాండ్ ఓపెనింగ్ సెరిమనీ నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ కార్యక్రమంలో శ్రేయా ఘోషల్, శ్రద్ధా కపూర్, దిశా పటాని, కరణ్ ఔజ్లా వంటి ప్రముఖులను ఆహ్వానించడానికి ఃఅఅఎ ప్రయత్నిస్తోంది. ఈ సీజన్‌లో కొత్త మార్పులు, డీఆర్ఎస్ నియమాల్లో మార్పులు, టైమ్ ఔట్ పాలసీలపై చర్చించేందుకు ఈ సమావేశం ఉపయోగపడనుంది. ప్రతి ఫ్రాంచైజీకి తమ ప్లేయర్లతో సమన్వయం చేసుకునేందుకు, కొత్త మార్గదర్శకాలను అమలు చేసేందుకు ఈ సమావేశం అవకాసం కల్పించనుంది. ఃఅఅఎ ప్రతినిధులు సమావేశం సందర్భంగా కొత్త రూల్స్, ప్రొటోకాల్స్, ప్లేయర్ వెల్ఫేర్ మరియు టోర్నమెంట్ షెడ్యూల్ గురించి స్పష్టతనిస్తారు. అలాగే, ఈ సమావేశం ద్వారా ప్రతి ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్, కోచింగ్ స్టాఫ్ మరియు ప్లేయర్లకు మెరుగైన అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నారు. ఈ సమావేశం ద్వారా, ఃఅఅఎ అన్ని ఫ్రాంచైజీలతో సమన్వయం మెరుగుపరచాలని, కొత్త సీజన్‌కు సంబంధించి మార్పులు మరియు నవీకరణలను అందరికీ తెలియజేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కెప్టెన్లు మరియు మేనేజర్లతో ఈ సమావేశం సజావుగా జరిగి, ఎఖఒ 2025 సీజన్ విజయవంతంగా ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాము.

# ఈసారి కప్పు పక్కా.. అందరూ డైనోసర్‌లే.. బరిలోకి దిగితే బాక్సులు బద్దలవ్వాల్సిందే

గత ఐపీఎల్ సీజన్‌లో చివరిసారి ఫైనలిస్ట్ అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీ20 క్రికెట్ నిర్వచనాన్నే మార్చేసింది. ఈ జట్టు ఒకే సీజన్‌లో ఎన్నో ఐపీఎల్ రికార్డులు సృష్టించింది. వీటిని బద్దలు కొట్టడం అంత సులభం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ జట్టు అభిమానుల సంఖ్య వేగంగా పెరగడానికి ఇదే కారణం. ఈసారి




కూడా, ఈ జట్టు పాట్ కమ్మిన్స్ నాయకత్వంలో బరిలోకి దిగేందుకు సిద్ధమైంది. అభిమానులు మరోసారి తుఫాన్ ఆటను చూడాలని ఆశిస్తున్నారు. వేలంలో సిద్ధం చేసిన జట్టును చూస్తే, హైదరాబాద్ జట్టు తన ఆట శైలిలో ఎటువంటి మార్పులు చేయబోదని స్పష్టమవుతుంది. ఇప్పటికే తుఫాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఈసారి మరింత బలోపేతం చేసే ప్రయత్నం జరిగింది. ఎఖఒ 2025లో కావ్య మారన్ జట్టులో ఎంత మంది మ్యాచ్ విన్నర్లు, ఎక్స్-ఫ్యాక్టర్ ఆటగాళ్లు ఉన్నారో ఓసారి తెలుసుకుందాం..2024లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ (ాఖీఊ) ఆరు సంవత్సరాల తర్వాత తొలిసారి ఫైనల్ ఆడింది. తమ మొదటి ఏడు ఆటల్లో ఐదు విజయాలతో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. చివరికి, మరో మూడు విజయాలలతోపాటు మరో ఫలితం తేలని మ్యాచ్‌తో వారు గ్రూప్ దశ చివరిలో రాజస్థాన్ రాయల్స్ (ఖీఖీ) తో 17 పాయింట్లతో సమంగా నిలిచింది. కానీ, మెరుగైన నెట్ రన్ రేట్ కారణంగా ాఖీఊ రెండవ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత క్వాలిఫైయర్ 1లో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఐఐఖీ) చేతిలో ఓడిపోయింది. కానీ, క్వాలిఫైయర్ 2లో ఖీఖీను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ మళ్ళీ ఐఐఖీ చేతిలో ఓడిపోయింది.గత సంవత్సరం ాఖీఊ మరింత దూకుడుగా బ్యాటింగ్ చేసి జట్టును ముందుకు తీసుకెళ్లింది. మూడుసార్లు 250+ స్కోర్లు సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఖీఅః)పై మూడు వికెట్లకు 287 పరుగులతో టోర్నమెంట్ చరిత్రలో అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఎస్ఆర్‌హెచ్ లైనప్‌లో ఇప్పటికీ అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి ఉన్నారు. తాజాగా ఇషాన్ కిషన్‌లో మరో తుఫాన్ బ్యాట్స్‌మన్ చేరడంతో, ాఖీఊ టెంప్లేట్‌ను మరింత మార్చే అవకాశం ఉంది.టాప్-5లో స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికీ, ాఖీఊలో భారత బ్యాట్స్‌మెన్ లేకపోవడం గమనార్హం. అనికేత్ వర్మ తన తొలి సీజన్‌లో ఉన్నాడు. అభినవ్ మనోహర్ 2024లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. సచిన్ బేబీ చివరిసారిగా 2021లో ఎఖఒలో ఆడాడు. కెప్టెన్ పాట్ కమ్మిన్స్, హెడ్, క్లాసెన్ ప్లేయింగ్ చీఎలో చోటు దక్కించుకున్నారు. అలాగే, నాల్గవ విదేశీ ఆటగాడిగా కమిందు మెండిస్‌ను చేర్చుకోవచ్చు.ాఖీఊ బౌలింగ్ యూనిట్‌కు కెప్టెన్ పాట్ కమ్మిన్స్ స్వయంగా నాయకత్వం వహిస్తాడు. జయదేవ్ ఉనద్కట్‌ను మొదట విడుదల చేసింది. ఆ తర్వాత జట్టు తిరిగి సంతకం చేసింది. కానీ, 2025 నాటికి వారికి కొత్త బౌలింగ్ దాడి తయారైంది. కమ్మిన్స్, ఉనద్కట్‌లకు ఇప్పుడు మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్ మద్దతు ఉంది. 2014 నుంచి ఎస్ఆర్‌హెచ్‌తో ఆడుతోన్న భువనేశ్వర్ కుమార్ ాఖీఊ తో లేనందున, షమీ వారి ప్రధాన బౌలర్‌గా కొత్త బంతిని నిర్వహించే అవకాశం ఉంది. విదేశీ బౌలర్లలో, ాఖీఊ ఆడమ్ జంపా, ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్‌లను తీసుకోవచ్చు. అయితే రెడ్డి, అభిషేక్, హెడ్, కమిందు కూడా కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసే ఛాన్స్ ఉంది.గత సీజన్‌లో అభిషేక్, హెడ్ ప్రత్యర్థి జట్ల ఆటను పూర్తిగా దెబ్బతీశారు. పవర్ ప్లేలో పరుగుల వర్షం కురిపించారు. కానీ, సీజన్‌లోని చివరి నాలుగు మ్యాచ్‌లలో ఇద్దరూ అదే ఫామ్‌ను కొనసాగించలేకపోయారు. ఇద్దరూ కలిసి 15 పరుగులు మాత్రమే జోడించారు. అయితే, ాఖీఊ ఓపెనర్లు సగం సీజన్ అయినా తమ ఫామ్‌ను కొనసాగించినట్లయితే, ప్రత్యర్థి జట్లకు ఇబ్బందులు తప్పవు.కమిందు మెండిస్ 12 మ్యాచ్‌ల తర్వాత 62.31 టెస్ట్ సగటును కలిగి ఉన్నాడు. కానీ, అత్యుత్తమ బౌలర్లను ఎదుర్కోవడంలో అతని సామర్థ్యం ఐపీఎల్‌లో కూడా ఉపయోగపడుతుంది. ప్రధానంగా బలం మీద ఆధారపడిన ాఖీఊ లైనప్‌లో, పరిస్థితులు లేదా మ్యాచ్ పరిస్థితి డిమాండ్ చేస్తే అతను ఆర్డర్‌ను కూడా పెంచుకోవచ్చు. అతని ఫింగర్ స్పిన్ కూడా ఉపయోగకరంగా ఉంటుంది.కమ్మిన్స్ మడమ గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడలేదు. కానీ, అతను మళ్ళీ బౌలింగ్ చేయడం ప్రారంభించాడు.  కోలుకున్నాడు. గత ఏడాది జులైలో జరిగిన ఓఒఅ ఫైనల్‌లో అతను చివరిసారిగా ౹20 వ ఇంగ్లాండ్ భారత పర్యటన సందర్భంగా బ్రైడాన్ కార్స్ ఎడమ కాలుకు గాయమైంది. దీని కారణంగా ాఖీఊ అతని స్థానంలో వియాన్ ముల్డర్‌ను చేర్చుకుంది. 1 ట్రావిస్ హెడ్, 2 అభిషేక్ శర్మ, 3 ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), 4 నితీష్ కుమార్ రెడ్డి, 5 హెన్రిచ్ క్లాసెన్, 6 అనికేత్ వర్మ, 7 అభినవ్ మనోహర్, 8 పాట్ కమిన్స్ (కెప్టెన్), 9 హర్షల్ పటేల్, 10 రాహుల్ చాహర్, 11 మహమ్మద్ షమీ లేదా ఆడమ్ జంపా.

# పాకిస్థాన్ ఆల్‌రౌండర్‌కు మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా



క్రైస్ట్‌చర్చ్: పాకిస్థాన్ ఆల్‌రౌండర్ ఖుష్‌దిల్ షాకు .. మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ వేశారు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో అతను ఉల్లంఘనకు పాల్పడ్డాడు. ప్రవర్తనా నియమావళి లెవల్ 2 ను ఉల్లంఘించినట్లు ఐసీసీ పేర్కొన్నది. మైదానంలో అనుచిత రీతిలో మరో ప్లేయర్‌ను ఢీకొట్టడం వల్ల మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. దీనిపై ప్రకటన రిలీజ్ చేసింది. ఖుష్‌దిల్‌కు క్రమశిక్షణా రికార్డులో మూడు డీమెరిట్ పాయింట్లు కూడా జతకూడాయి. గడిచిన 24 నెలల కాలంలో ఇదే తొలి తప్పుగా చిత్రీకరించారు. ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో.. కివీస్ బౌలర్ జకరీ ఫోక్స్‌ను బ్యాటర్ ఖుష్‌దిల్ ఢీకొట్టాడు. వికెట్ల మధ్య పరుగు తీస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. తప్పును అంగీకరిస్తున్నట్లు ఖుల్‌దిల్ చెప్పాడు. ఐసీసీ విధించిన జరిమానాను ఆమోదించాడు.లెవల్ 2 ఉల్లంఘన ప్రకారం.. ఆటగాళ్లకు 50 నుంచి 100 శాతం వరకు మ్యాచ్ ఫీజులో కోత విధిస్తారు. లేదంటే రెండు సస్పెన్షన్ పాయింట్లు జోడిస్తారు. ఒకవేళ 24 నెలల్లో డీమెరిట్ పాయింట్లు నాలుగుకు చేరితే, అప్పుడు ఆ క్రికెటర్‌ను బ్యాన్ చేస్తారు. రెండు సస్పెన్షన్ పాయింట్లు ఉంటే ఒక టెస్టు లేదా రెండు వన్డేలు, లేదా రెండు టీ20ల నుంచి నిషేధం విధిస్తారు.

# పంజాబ్ కింగ్స్ ఫస్ట్-చాయిస్ ఎలెవన్ లీక్ చేసిన శశాంక్ సింగ్.. శ్రేయాస్ అయ్యర్ స్థానం ఎక్కడో తెలుసా?



ఇండియన్ ప్రీమియర్ లీగ్  2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు ఎలా ఉండబోతుందో దాని బ్యాట్స్‌మన్ శశాంక్ సింగ్ ముందుగానే అంచనా వేసాడు. శ్రేయాస్ అయ్యర్ నేతృత్వంలో ఖఃఖూ, తమ మొదటి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. అయితే, శశాంక్ చేసిన జట్టు ఎంపికలో కొన్ని ఆశ్చర్యకరమైన మార్పులు కనిపించాయి, ముఖ్యంగా ఫామ్‌లో ఉన్న ఆల్-రౌండర్ అజ్మతుల్లా ఒమర్జాయ్‌ను జట్టులోకి తీసుకోకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. తన యూట్యూబ్ ఇంటర్వ్యూలో, ఓపెనింగ్ బ్యాటర్‌గా జోష్ ఇంగ్లిస్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌లను ఎంపిక చేశాడు. మూడో స్థానంలో ఖఃఖూ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఉంటాడని పేర్కొన్నాడు. నాలుగో స్థానంలో ఆస్ట్రేలియా స్టార్ ఆల్-రౌండర్ మార్కస్ స్టోయినిస్, ఐదో స్థానంలో గ్లెన్ మాక్స్‌వెల్ ఉంటారని తెలిపాడు. గత సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న శశాంక్ సింగ్ తన స్థానాన్ని ఆరో నెంబర్ వద్ద భద్రపరచుకున్నాడు. శశాంక్ తర్వాత ఏడో స్థానంలో నెహాల్ వధేరా ఉంటారని చెప్పాడు. కానీ, ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేసిన విషయం ఏంటంటే, ఒమర్జాయ్ స్థానంలో దక్షిణాఫ్రికా సీమ్-బౌలింగ్ ఆల్-రౌండర్ మార్కో జాన్సెన్‌ను ఎంపిక చేయడం. ఒమర్జాయ్ ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతమైన ప్రదర్శన చేశాడు. మూడు మ్యాచ్‌ల్లో 126 పరుగులు చేయడంతో పాటు ఏడు వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో, ఒమర్జాయ్‌ను జట్టులోకి తీసుకోకపోవడం ఒవర్సీస్ ప్లేయర్ కోటా వల్ల అయిందని విశ్లేషకులు భావిస్తున్నారు. స్పిన్ విభాగంలో హర్‌ప్రీత్ బ్రార్, యుజ్వేంద్ర చాహల్ స్థానం దక్కించుకోగా, పేస్ విభాగంలో ప్రధాన బౌలర్‌గా అర్ష్‌దీప్ సింగ్‌ను ఎంపిక చేశాడు. జోష్ ఇంగ్లిస్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (చిఐ), శ్రేయాస్ అయ్యర్ (అ), మార్కస్ స్టోయినిస్, గ్లెన్ మాక్స్‌వెల్, శశాంక్ సింగ్, నెహాల్ వధేరా, మార్కో జాన్సెన్, హర్‌ప్రీత్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్‌ఖఃఖూ గెలుపు అవకాశాలు ఎంతవరకు ఉంటాయో చూడాలి, కానీ ఈ ఎలెవన్ ఐపీఎల్ 2025లో చాలా ఉత్కంఠభరితమైన ప్రదర్శన ఇవ్వబోతోందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు!

## హిట్ మ్యాన్ కి బీపీ తెప్పించిన ఫోటోగ్రాఫర్లు.. బదులుగా రోహిత్ ఏంచేసాడో చూడండి

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ తన కూతురు సమైరా ఫోటోలను తీయడానికి ప్రయత్నించిన ఫోటోగ్రాఫర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియోలో, రోహిత్ తన కూతురితో కలిసి తన కారు వైపు నడుస్తున్నప్పుడు, కొంతమంది ఫోటోగ్రాఫర్లు ఆమెను క్లిక్ చేయాలని ప్రయత్నించారు. దీనిని గమనించిన రోహిత్, సమైరాను కెమెరాల నుండి కాపాడటానికి ఆమెను త్వరగా వెనక్కి లాగాడు. తర్వాత సమైరాను కారులో ఎక్కించేందుకు సహాయపడుతూ, ఫోటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేశాడు. అయితే, పరిస్థితి కొంత సద్దుమణిగిన తర్వాత, రోహిత్ మళ్లీ తన స్వభావానికి తగ్గట్టుగా శాంతియుతంగా ప్రవర్తించి, కొందరు అభిమానులకు ఫోటోల కోసం పోజులిచ్చాడు. ఈ ఘటన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) 2025 ప్రారంభానికి ముందు జరిగింది. రోహిత్, ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ (ఓఎ) జట్టు సభ్యుడిగా చెన్నై సూపర్ కింగ్స్ (అూఐ) తో తొలి మ్యాచ్‌కి సిద్ధమవుతున్నాడు. ఎఖఒ 2025లో ముంబై ఇండియన్స్ జట్టు కోసం అతను కీలక ఆటగాడిగా ఉండనున్నాడు. ఇంతలో, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఎఖఒ 2025లో ఆడబోతున్న యువ క్రికెటర్లకు ప్రత్యేక సందేశాన్ని ఇచ్చాడు. జియో హాట్‌స్టార్ ఇంటర్వ్యూలో, అతను తన కెరీర్‌లో వచ్చిన ఎత్తుపల్లాలను గుర్తు చేస్తూ, ఆటగాళ్లకు ఒక స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చాడు. "ఐపీఎల్‌లోకి వచ్చే యువ ఆటగాళ్లు చాలా ప్రతిభావంతులు. వారికి నా సందేశం చాలా స్పష్టంగా ఉంది ? 'మీ మీద మీరు నమ్మకాన్ని పెంచుకోండి'. వారు మంచి ఆటగాళ్లు కాబట్టే ఇక్కడికి వచ్చారు, కానీ వారి ఎదుగుదలకి అతిపెద్ద అడ్డంకి స్వీయ సందేహమే. కొన్నిసార్లు, ఆటగాళ్లు తమ సామర్థ్యాన్ని క్షణిక సంశయంతో తక్కువ చేసి చూసుకుంటారు. ఆ సందేహాన్ని జయించగలిగితేనే నిజమైన విజయాన్ని సాధించగలుగుతారు" అని పాండ్యా అన్నాడు. హార్దిక్ తన కెరీర్ అనుభవాలను పంచుకుంటూ, ఆటలో సమతుల్యత ఎంత ముఖ్యమో వివరించాడు. "తటస్థంగా ఉండటం వల్ల వారు అవకాశాలను పెంచుకోవచ్చు. ప్రతిభ మాత్రమే కాకుండా, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కోవడం కూడా విజయానికి కీలకం. యువ ఆటగాళ్లు నైపుణ్యం పరంగా చాలా ముందున్నా, మానసికంగా సిద్ధంగా ఉండటమే నిజమైన సవాలు" అని హార్దిక్ అభిప్రాయపడ్డాడు. ఎఖఒ 2025 సీజన్‌లో రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా ఇద్దరూ చాలా కీలకమైన పాత్ర పోషించబోతున్నారు. ముంబై ఇండియన్స్ జట్టు వాంఖడే స్టేడియంలో తమ అభిమానుల ముందు ప్రదర్శన ఇవ్వబోతోంది. ఈసారి హార్దిక్ కెప్టెన్సీలో ఓఎ ఎలా రాణించబోతుందో చూడాలి, అలాగే రోహిత్ తన ఆటతో మరోసారి అభిమానులను మైమరపించగలడా? అనే ప్రశ్న అభిమానులలో ఆసక్తిని పెంచుతోంది.

శ్రీచక్ర




# సబ్బులు చర్మాన్ని తెల్లగా మారుస్తాయా? నిజాలు తెలుసుకోండి!



ప్రతి ఒక్కరూ అందంగా, కాంతివంతంగా కనిపించాలని కోరుకుంటారు. మార్కెట్లో లభించే అనేక రకాల సౌందర్య ఉత్పత్తులు ఈ కోరికను మరింత పెంచుతున్నాయి. ముఖ్యంగా చర్మాన్ని తెల్లగా మార్చేస్తామని చెప్పే సబ్బుల గురించి చాలా మందిలో ఆసక్తి ఉంటుంది. నిజంగానే ఈ సబ్బులు చర్మాన్ని తెల్లగా మారుస్తాయా? వాటిలో ఉండే పదార్థాలేంటి? వీటి వాడకం వల్ల ఏమైనా దుష్ప్రభావాలు ఉంటాయా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలుసుకుందాం! చాలా మంది నమ్మేదానికి విరుద్ధంగా, సాధారణ సబ్బులు చర్మాన్ని శాశ్వతంగా తెల్లగా మార్చలేవు. సబ్బులు ప్రధానంగా చర్మంలో పేరుకున్న మురికి, జిడ్డు, ఇతర మలినాలను తొలగించడానికి పనిచేస్తాయి. కొన్ని ప్రత్యేకమైన సబ్బులలో చర్మాన్ని కాంతివంతంగా లేదా తాజాగా కనిపించేలా చేసే పదార్థాలు ఉండవచ్చు, కానీ అవి చర్మపు సహజ రంగును మార్చలేవు. మార్కెట్లో లభించే కొన్ని సబ్బులు "వైట్నింగ్ సోప్స్" లేదా "స్కిన్ లైట్నింగ్ సోప్స్" అనే పేర్లతో విక్రయించబడుతుంటాయి. వీటిలో చర్మాన్ని కాంతివంతం చేసే కొన్ని రసాయన పదార్థాలు ఉండవచ్చు. వీటిలో హైడ్రోక్వినోన్ ఒకటి. ఇది చర్మపు రంగును ఉత్పత్తి చేసే మెలనిన్ అనే వర్ణద్రవ్యం ఉత్పత్తిని తగ్గించే ఒక శక్తివంతమైన రసాయనం. అయితే, ఇది చర్మానికి హాని కలిగించే అవకాశం ఉంది మరియు అనేక దేశాలలో దీని వాడకంపై పరిమితులు ఉన్నాయి లేదా నిషేధించబడింది. కోజిక్ యాసిడ్అయితే, ఇది కొంతమందిలో చర్మపు చికాకు మరియు అలెర్జీలకు కారణం కావచ్చు. నియాసినమైడ్ ఇది చర్మాన్ని కాంతివంతం చేయడంలో, మచ్చలను తగ్గించడంలో, చర్మపు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది సాధారణంగా సురక్షితమైనదిగా పరిగణించబడుతుంది. ఇది చర్మాన్ని కాంతివంతం చేయడానికి మరియు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. అంతే కాకుండా గ్లైకోలిక్ యాసిడ్ కూడా మరొకటి ఉంది. ఇది ఒక ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్ ఇది చర్మం పై పొరను తొలగించి, కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, తద్వారా చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది ఈ సబ్బుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఏమిటి? "వైట్నింగ్" లేదా "స్కిన్ లైట్నింగ్" సబ్బుల్లో ఉపయోగించే కొన్ని రసాయనాలు చర్మానికి హాని కలిగించవచ్చు. ముఖ్యంగా హైడ్రోక్వినోన్ వంటి పదార్థాలు దీర్ఘకాలికంగా వాడితే చర్మంపై శాశ్వత మచ్చలు, చర్మం పలుచబడటం, సూర్యరశ్మికి మరింత సున్నితంగా మారడం వంటి సమస్యలకు దారితీయవచ్చు. కోజిక్ యాసిడ్ కూడా కొంతమందిలో చర్మపు చికాకు మరియు అలెర్జీలకు కారణం కావచ్చు. చర్మాన్ని కాంతివంతంగా ఉంచుకోవడం ఎలా? చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచుకోవడానికి అనేక సురక్షితమైన మార్గాలు ఉన్నాయి. సూర్యుని అతినీలలోహిత కిరణాలు చర్మానికి హాని కలిగిస్తాయి. మెలనిన్ ఉత్పత్తిని పెంచుతాయి. కాబట్టి, ప్రతిరోజూ ఎస్పీఎఫ్ కలిగిన సన్‌స్క్రీన్ ఉపయోగించడం చాలా ముఖ్యం. పండ్లు, కూరగాయలు మరియు యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. నీరు చర్మాన్ని తేమగా ఉంచుతుంది మరియు కాంతివంతంగా కనిపించేలా చేస్తుంది. చర్మంలో పేరుకున్న మురికి మరియు మలినాలను తొలగించడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. మీ చర్మ రకానికి తగిన మాయిశ్చరైజర్ మరియు ఇతర చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. పసుపు, చందనం వంటి సహజమైన పదార్థాలను ఉపయోగించడం వల్ల చర్మానికి కాంతి లభిస్తుంది.

# ఎముకల పుష్టి ఈ ఆహారాలతో... నిర్లక్ష్యం చెయ్యొద్దు!

ప్రతి మనిషి శరీరంలోను ఎముకలకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. మన ఎముకలు దృఢంగా ఉంటేనే మనం దృఢంగా కనిపిస్తాం. వయసు పెరుగుతున్న కొద్ది ఎముకలు బలహీనపడతాయి. శరీరంలో కాల్షియం లెవెల్స్ తగ్గడంతో ఎముకలు పటుత్వాన్ని కోల్పోతాయి. ఎప్పుడు దృఢమైన ఎముకలు ఉండాలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇక ఎముకలు దృఢంగా ఉండాలంటే ఏం చేయాలి? ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఎముకలు ధృడంగా ఉండాలంటే ఇలా చెయ్యండి ఎముకలు దృఢంగా ఉండడం కోసం మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. మన జీవనశైలి అలవాట్లు మార్చుకోవాలి. ఆరోగ్యకరమైన ఎముకలు ఉండాలంటే ఆకుకూరలు కూరగాయలు తినడం మాత్రమే కాకుండా పాలు తాగడం మంచిది. పాలల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పాలల్లో దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి కాబట్టి ఇవి మన ఎముకలను దృఢంగా ఉంచడానికి సహాయపడతాయి. ఎముకల బలం కోసం ఇవి తినండి ఎముకలు దృఢంగా ఉండాలంటే మన ఆహారంలో నువ్వులను కూడా ఒక భాగంగా చేసుకోవడం మంచిది. నువ్వులలో పాలకంటే అదనంగా 13% ఎక్కువ క్యాల్షియం ఉంటుంది. 100 గ్రాముల నువ్వులలో 1450 గ్రాముల కాల్షియం ఉంటుంది. అటువంటి నువ్వులను ప్రతిరోజు ఒక గుప్పెడు తింటే మన శరీరానికి కావలసిన క్యాల్షియం లభిస్తుంది. ఇది మన ఎముకలను దృఢంగా ఉంచుతుంది. ఎముకల బలానికి ప్రోటీన్ ఎముకలు దృఢంగా ఉండాలంటే మనకు కావాల్సినంత ప్రోటీన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. దాదాపు 50% ఎముక ప్రోటీన్ తోనే తయారవుతుంది. చాలామంది తక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కూడా క్యాల్షియం సమస్య వస్తుంది. ఎముకలు బలంగా ఉండడానికి తగినంత ప్రోటీన్ తీసుకుంటే మంచిది. అలాగే ఉడకబెట్టిన గుడ్లు మన ఆహారంలో భాగంగా ఉండేలాగా చూసుకోవాలి. ఉడకబెట్టిన కోడి గుడ్లు కూడా ఎముకల బలానికి బాగా దోహదం చేస్తాయి. ఎముకల ఆరోగ్యానికి డ్రై ఫ్రూట్స్ అంతేకాదు ఎముకలు బలంగా ఉండాలంటే డ్రై ఫ్రూట్స్ ని కూడా మనం ఆహారంలో భాగంగా చేసుకోవాలి. జీడిపప్పు, బాదం పప్పు, వాల్నట్ వంటి వాటిని ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ఎముకలు దృఢంగా ఉంటాయి. కనుక మనం దృఢంగా ఉండాలంటే మన ఎముకలు పుష్టిగా ఉండాలి. ఎముకలు పుష్టిగా ఉండాలంటే తీసుకునే ఆహారంలోనూ పైన పేర్కొన్న వాటిని తీసుకుంటే మంచిది.



# బెల్లం తింటే కిడ్నీలు పాడవుతాయా? నిజం ఎంత?

బెల్లం.. మన భారతీయ వంటకాల్లో తరతరాలుగా వాడుతున్న ఒక సహజమైన తీపి పదార్థం. పంచదారకు ప్రత్యామ్నాయంగా దీన్ని చాలామంది ఇష్టపడతారు. ఆరోగ్యానికి కూడా మంచిదని నమ్ముతారు. కానీ, ఈ మధ్యకాలంలో బెల్లం తింటే కిడ్నీలు పాడవుతాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మందిలో బెల్లంపై భయం మొదలైంది. అసలు ఈ ప్రచారంలో నిజం ఎంత? బెల్లం నిజంగానే కిడ్నీలకు హాని చేస్తుందా? లేదా ఇది కేవలం అపోహ మాత్రమేనా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే, బెల్లం గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. బెల్లం సహజమైన తీపి పదార్థం.. బెల్లం చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారుచేసే ఒక సంప్రదాయ తీపి పదార్థం. దీన్ని శుద్ధి చేయకుండా తయారుచేస్తారు కాబట్టి, ఇందులో ఖనిజాలు, విటమిన్లు వంటి పోషకాలు ఉంటాయి. బెల్లంలో ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలతో పాటు కొన్ని విటమిన్లు కూడా ఉంటాయి. అందుకే దీన్ని పంచదార కంటే ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా భావిస్తారు. బెల్లం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.. బెల్లం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయ పడుతుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. భోజనం తర్వాత కొంచెం బెల్లం తింటే ఆహారం బాగా జీర్ణమవు తుంది. బెల్లంలో గ్లూకోజ్, సుక్రోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. అలసటగా ఉన్నప్పుడు కొంచెం బెల్లం తింటే వెంటనే శక్తి వస్తుంది. బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.



ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి కణాలను రక్షిస్తాయి. దీనిలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఇది చాలా ఉపయోగకరమైనది. బెల్లం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మూత్రపిండాలపై బెల్లం ప్రభావం.. అపోహలు- వాస్తవాలు బెల్లం తినడం వల్ల కిడ్నీలు పాడవుతాయా? చాలామందిలో ఉన్న భయం ఇదే. కానీ, నిజం ఏమిటంటే, బెల్లం నేరుగా కిడ్నీలను పాడుచేయదు. కానీ, కొన్ని సందర్భాల్లో, కొన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే సమస్యలు వచ్చే అవకాశం ఉంది. బెల్లం మితంగా తీసుకుంటే కిడ్నీలకు హాని చేయదు. వాస్తవానికి, బెల్లం కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కానీ, అతిగా తీసుకుంటే మాత్రం సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ నివారణలు మీకోసమే!" కిడ్నీలకు ప్రమాదకరమైనది బెల్లం కాదు, అధిక చక్కెర తీసుకోవడం. బెల్లంలో చక్కెర ఉంటుంది. కాబట్టి, దీన్ని అతిగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. డయాబెటిస్ ఉన్నవారిలో ఇది మరింత ప్రమాదకరంగా మారవచ్చు. డయాబెటిస్ అనేది కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణం. అధిక రక్తంలో చక్కెర స్థాయిలు కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతాయి, క్రమంగా కిడ్నీలు దెబ్బతినే అవకాశం ఉంది. ఏదైనా సరే, మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. బెల్లం కూడా అంతే. రోజుకు ఒక మోతాదులో బెల్లం తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు రావు. కానీ, రోజుకు చాలా ఎక్కువ మోతాదులో బెల్లం తీసుకుంటే మాత్రం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి కిడ్నీలపై ప్రభావం చూపవచ్చు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెల్లం తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కిడ్నీలు సరిగా పనిచేయనప్పుడు, శరీరంలోని వ్యర్థ పదార్థాలను బయటకు పంపడం కష్టమవుతుంది. బెల్లంలో పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారిలో పొటాషియం స్థాయిలు పెరిగితే ప్రమాదకరంగా మారవచ్చు. కాబట్టి, కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెల్లం తీసుకునే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. బెల్లం తీసుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు బెల్లం ఆరోగ్యకరమైన ఆహారమే అయినప్పటికీ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. రోజుకు ఎంత బెల్లం తీసుకోవాలనే దానిపై శ్రద్ధ పెట్టండి. అతిగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. రోజుకు 1-2 టేబుల్ స్పూన్ల బెల్లం తీసుకోవడం సాధారణంగా సురక్షితం. కానీ, మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి మోతాదు మారవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు బెల్లం తీసుకునే ముందు డాక్టర్‌ను తప్పకుండా సంప్రదించాలి. బెల్లం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది కాబట్టి, మోతాదు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు బెల్లం తీసుకోవాలనుకుంటే, ముందుగా డాక్టర్‌ను సంప్రదించి వారి సలహా మేరకు తీసుకోవడం మంచిది." ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయమా? పంచదారతో పోలిస్తే బెల్లం ఖచ్చితంగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. బెల్లంలో పోషకాలు ఉంటాయి, పంచదారలో కేవలం క్యాలరీలు మాత్రమే ఉంటాయి. కానీ, బెల్లం కూడా చక్కెర పదార్థమే అని గుర్తుంచుకోవాలి. దీన్ని అతిగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తప్పవు. మితంగా తీసుకుంటే బెల్లం ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్‌లో వివిధ రకాల బెల్లం లభిస్తుంది. నాణ్యమైన, స్వచ్ఛమైన బెల్లాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. రసాయనాలు కలపని, సహజ పద్ధతిలో తయారుచేసిన బెల్లం ఆరోగ్యానికి మంచిది. ఏది ఏమైనా, మీ ఆహారంలో మార్పులు చేసే ముందు డాక్టర్‌ను సంప్రదించడం ఉత్తమం.

# కళ్ళవాపు సమస్యతో ఇబ్బంది పడుతున్నారా? అయితే ఈ నివారణలు మీకోసమే!

కళ్ళ చుట్టూ వాపు.. ఇది ఒక రకమైన కంటి సమస్య. ఈ సమస్యతో చాలా మంది తెగ బాధపడుతూ ఉంటారు. కళ్ళ చుట్టూ వాపు కొంతమందికి ఎక్కువగా ఉదయం నిద్ర లేచిన వెంటనే కనిపిస్తుంది. విపరీతంగా ఏడ్చిన వారికి కూడా కళ్ళ చుట్టూ వాపు రావటం మనం చాలా సందర్భాలలో గమనిస్తూ ఉంటాం. అయితే చాలామందికి ఈ కళ్ళ చుట్టూ వాపు కొద్దిసేపటి తరువాత తగ్గిపోతే మరి కొంతమందికి ఎక్కువసేపు కళ్ళ చుట్టూ వాపు సమస్య ఉంటుంది. కళ్ళ చుట్టూ వాపు.. ఇదొక కారణం ఇక అలాంటివారు కళ్ళవాపు తగ్గాలంటే ఎలాంటి చిట్కాలను పాటించాలో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కళ్ళ చుట్టూ వాపు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ముఖ్యంగా మంచి నిద్ర పోవాలి. కచ్చితంగా ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్ర పోవాల్సిన అవసరం ఉంది. అసలే నిద్ర తక్కువ పోకూడదు. వీటితో కళ్ళవాపు తగ్గుతుంది టీ బ్యాగ్ ను కొద్దిగా నీటితో తడిపి దానిని ఫ్రిజ్లో పెట్టి అది గడ్డ కట్టిన తర్వాత కంటి కింద పది నిమిషాలు సాధారణ ఉష్ణోగ్రత వచ్చేవరకు ఈ టీ బ్యాగ్ ఐస్ క్యూబ్ ను ఉంచితే ఈ ఐస్ క్యూబ్ తో కూడా కళ్ళ వాపు సమస్య తగ్గుతుంది. కాఫీ క్యూబ్స్ తో కళ్ళ చుట్టూ మసాజ్ చేయడం వల్ల కూడా కళ్ళ వాపు తగ్గుతుంది. వీటిని వాడి చూడండి... కళ్ళవాపుకు చెక్ దీనికి చేయవలసింది నీటిని వేడి చేసి ఒక చెంచా కాఫీ పొడిని దానిలో వేసి మరిగించి ఆ నీరు చల్లారిన తర్వాత ఐస్ ట్రేలో పోసి భద్రపరుచుకుంటే ఉదయాన్నే నిద్ర లేచిన వెంటనే ఆ క్యూబ్స్ తో కళ్ళ చుట్టూ నిదానంగా మసాజ్ చేస్తే కళ్ళ వాపు తగ్గుతుంది.ఒక కీర దోసకాయ ముక్కను కానీ బంగాళాదుంపని గాని కట్ చేసి కళ్ళ పైన కాసేపు పెట్టుకుంటే వాపు సమస్య తగ్గుతుంది. ఉప్పు తగ్గించండి చాలామంది ఆహారంలో ఎక్కువ ఉప్పు తీసుకుంటూ ఉంటారు. ఉప్పు ఆహారంలో ఎక్కువ తీసుకుంటే కూడా కళ్ళ వాపులు వస్తాయి. అందుకే ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకోవాలి. దూదిని చల్లని పాలల్లో ముంచి కళ్ళ చుట్టూ రాసుకుంటూ ఒక పది పదిహేను నిమిషాలు చేస్తే కళ్ళ వాపు సమస్య తగ్గుతుంది. కళ్ళ వాపు ఉంటే ఈ విషయాల్లో జాగ్రత్త అంతేకాదు కళ్ళల్లో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే కళ్ళల్లో లెన్సులు పెట్టుకోకూడదు. ఇక కొంతమంది లిక్విడ్ ఐలైనర్ ఉపయోగిస్తూ ఉంటారు. ఈ లిక్విడ్ ఐలైనర్ వలన కూడా కళ్ళ వాపు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి లిక్విడ్ ఐలైనర్ కు బదులుగా పెన్సిల్ ఐ లైనర్ ఉపయోగిస్తే కళ్ళ వాపు సమస్య తగ్గుతుంది.






# సూపర్ హిట్ సినిమా ఓటీటీలో ఎప్పుడంటే..!




తమిళ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'డ్రాగన్' సినిమాతో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్నాడు. లవ్ టుడే సినిమాతో తెలుగులోనూ ఇతడికి గుర్తింపు లభించింది. ఆ గుర్తింపుతో డ్రాగన్ సినిమాను సైతం తెలుగులో విడుదల చేశారు. తమిళ్‌తో పాటు తెలుగులో డ్రాగన్ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. ఈతరం యూత్ ఆడియన్స్‌కి తెగ నచ్చే విధంగా ఈ సినిమా ఉంది అంటూ రివ్యూలు వచ్చాయి. తెలుగులో ఈ సినిమా ఊహించని విధంగా వసూళ్లు రాబట్టినట్లు బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ సినిమాను థియేటర్‌లో చూడని వారు ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వెయిట్ చేస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాలకు ఓటీటీ ద్వారా స్ట్రీమింగ్‌కి డ్రాగన్ సిద్ధం అయ్యాడు. ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ ద్వారా మార్చి 21న ఈ సినిమా స్ట్రీమింగ్ కాబోతుంది. ఈమధ్య కాలంలో థియేట్రికల్ రిలీజ్ కంటే ఓటీటీ ద్వారా స్ట్రీమింగ్ అయినప్పుడు ప్రేక్షకులు ఎక్కువ మంది చూస్తున్నారు. మిలియన్‌ల కొద్ది వ్యూస్‌ను దక్కించుకుంటూ, వందల మిలియన్‌ల వాచ్ అవర్స్‌ను దక్కించుకుంటున్న కంటెంట్ ఓరియంటెడ్ సినిమాల సరసన డ్రాగన్ సినిమా నిలుస్తుందనే విశ్వాసంను ఓటీటీ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న డ్రాగన్‌కి సహజంగానే ఓటీటీ ప్రేక్షకుల్లో అంచనాలు ఉంటాయి. డ్రాగన్ సినిమా స్టూడెంట్ ఎలా ఉండకూడదు, ఎలా ఉండాలి అనే విషయాన్ని చెప్పే విధంగా ఉంది. యూత్‌కి మంచి మెసేజ్‌ను ఇవ్వడంతో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. దాంతో సినిమాకి యూత్ ఆడియన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి కూడా మంచి స్పందన దక్కింది. మరోసారి ఓటీటీ ద్వారా కూడా యూత్ ఆడియన్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ డ్రాగన్ సినిమాను ఎంజాయ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. మార్చి 21న మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న డ్రాగన్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసంను మేకర్స్‌తో పాటు నెట్‌ఫ్లిక్స్ టీం మెంబర్స్ సోషల్ మీడియా ద్వారా వ్యక్తం చేస్తున్నారు.


# చిరంజీవి కూల్ గా..ఇంకా ఎన్ని నెలలు?

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న 'విశ్వంభర' రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ రాని సంగతి తెలిసిందే. ఏప్రిల్, మే, ఆగస్ట్ అంటూ వినిపిస్తుంది. కానీ ఏది క్లారిటీ లేదు. రిలీజ్ విషయంలో చిత్ర బృందం మౌనం వహిస్తోంది. సినిమాకు సంబంధించి సీజీ వర్క్ ఎక్కువగా ఉండటంతో రిలీజ్ విషయంలో స్పష్టత లోపించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొంత వర్క్ పూర్తయింది. అయితే పూర్తి చేయాల్సిన సీజీ ఇంకా చాలానే ఉంది. సోషియా ఫాంటసీ థ్రిల్లర్ చిత్రం కావడంతో సీజీ వర్క్ హాంకాంగ్ లో కూడా కొంత పని జరుగుతుంది. మేజర్ సన్నివేశాలకు సంబంధించి వనంతా అక్కడే జరుగుతుందని సమాచారం. అలాగే సినిమాలో ఓ ఐటం పాట కూడా ఉందిట. ఆ పాటకి సంబంధించి ఇంకా షూట్ మొదలవ్వలేదు. అందులో ఏ భామ నటించాలి అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు.



తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. శాటిలైట్ రైట్స్ ఇంకా అమ్ముడు పోలేదుట. అలాగే ఓటీటీ రైట్స్ విషయంలో ఇప్పటి వరకూ సంస్థలు ఏవీ ముదుకు రాక పోగా ఇప్పుడిప్పుడే ఆ బిజినెస్ గేట్లు తెరుచుకున్నట్లు వార్తలొస్తున్నాయి. కొన్ని ఓటీటీలు ఇప్పటికే బేరసారాలు మొదలు పెట్టినట్లు సమాచారం. ఓటీటీ డీల్ తర్వాత శాటిలైట్ విషయంలోనూ క్లారిటీ వస్తుంది. అయితే ఇంత వరకూ ఈ సినిమాకి సంబంధించి పెద్దగా బజ్ క్రియేట్ అవ్వలేదు. వావ్ అనిపించే ప్రచార చిత్రాలేవి రిలీజ్ కాలేదు. ఈ నేపథ్యంలోనే ఓటీటీ , శాటిలైట్ విషయంలో కొంత స్థబ్దత ఏర్పడి ఇప్పుడిప్పుడే తొలగిపోతున్నట్లు కనిపిస్తుంది. చిరంజీవి ఈ సినిమాకి సంబంధించి ఇంకా డబ్బింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే ఈ గ్యాప్ లోనే ఆయన కొత్త సినిమా అనీల్ రావిపూడి ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించాలని చూస్తున్నారు.

# జపాన్ లో రిలీజ్ కి ముందే టైగర్ విధ్వంసం!




: జపాన్ మార్కెట్ ని టాలీవుడ్ స్టార్లు ఎలా టార్గెట్ చేసారో చెప్పాల్సిన పనిలేదు. ప్రభాస్, ఎన్టీఆర్, బన్నీ, రామ్ చరణ్ జపాన్ మార్కెట్ కోసం పోటా పోటీగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా జపాన్ మార్కెట్ లో రామ్ చరణ్ -ఎన్టీఆర్ మధ్య పోటీ కనిపిస్తుంది. ఇద్దరు కలిసి నటించిన 'ఆర్ ఆర్ ఆర్' జపాన్ లో గ్రాండ్ విజయం సాధించడంతో? ఆ ఇద్దరికి ఒక్క సినిమాతోనే ఎనలేని గుర్తింపు దక్కిందక్కడ. జపాన్ లో ప్రత్యేకమైన అభిమానులు ఏర్పడ్డారు. తాజాగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' మొదటి భాగం జపాన్ రిలీజ్ కి రెడీ అయింది. మార్చి 28న చిత్రం జపాన్ లో రిలీజ్ అవుతుంది. దీనిలో భాగంగా తారక్ ప్రచారం కోసం 22న జపాన్ బయల్దేరుతున్నాడు. అక్కడ అభిమానులతో ఇంటరాక్ట్ అవుతారు. ఆ మధ్య లండన్ లో ఓ ఈవెంట్ కి హాజరైన సమయంలో జపాన్ కి రావాలని ప్రత్యేకంగా ఓ అభిమాని ఆహ్వానించారు. ఆ సమయంలో తప్పకుండా వస్తానంటూ తారక్ మాట ఇచ్చారు. 'దేవర' ప్రచారంలో భాగంగా ఇప్పుడు రెండు పనులు పూర్తవుతాయి. ప్రచారంతో పాటు అభిమానుల్ని కలిసినట్లు ఉంటుంది. అయితే ఈ సినిమా అక్కడ రిలీజ్ కి ముందే గత రాత్రి ప్రత్యేక ప్రైవేట్ ప్రివ్యూ షో వేసారు. దీనికి అభిమానుల నుంచి మంచి మద్దతు లభించింది. సినిమాకి ప్రీవ్యూతో పాజిటివ్ టాక్ వచ్చింది. యంగ్ టైగర్ లో మాస్ యాంగిల్ కి అక్కడ అభిమానులు బలంగా కనెక్ట్ అయ్యారు. దీంతో థియేట్రికల్ రిలీజ్ పై అంచనాలు ఒక్కసారిగా తారా స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో దేవర మొదటి భాగంగా జపాన్ లో బ్లాక్ బస్టర్ అందుకుంటుందనే నమ్మకం తెలుగు అభిమానుల్లో రెట్టింపు అయింది. ఈ చిత్రాన్ని మిక్కి లినేని సుధాకర్– కొసరాజు హరి– నందమూరి కళ్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మించిన సంగతి తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు.






# అనుష్క 'ఘాటి' – సౌండ్ లేదేంటి?

: సాధారణంగా హీరోయిన్స్ ఒక బిగ్ హిట్ పడితే ఆ తరువాత మరింత స్పీడ్ పెంచుతారు. కానీ అనుష్క బాహుబలి అనంతరం కాస్త స్లో అవ్వడం విశేషం. స్టార్ హీరోల రేంజ్ లో క్రేజ్ ఉన్నా కూడా ఆమె తొందరపడకుండా కంటెంట్ ఉన్న మంచి సినిమాలను సెలెక్ట్ చేసుకుంటోంది. టాలీవుడ్‌లో సూపర్ స్టార్ హీరోయిన్‌గా రాణించిన అనుష్క శెట్టి, తన విభిన్నమైన కథా ఎంపికలతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక కొన్నాళ్లుగా సినిమాలకు గ్యాప్ ఇచ్చిన అనుష్క, 2023లో 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నారు. ఇక ఆ తర్వాత ఆమె ప్రకటించని సినిమా, 'ఘాటి'. ఈ సినిమా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వేదం' టాలీవుడ్‌లో ఓ క్లాసిక్ మూవీగా నిలిచింది. 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇదే కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో అనుష్క నెవ్వర్ బిఫోర్ రోల్ లో నటించబోతున్నారని, ఆమె పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇక విక్రమ్ ప్రభు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నాడు. తమిళ ఇండస్ట్రీలో మంచి నటుడిగా పేరు తెచ్చుకున్న విక్రమ్ ప్రభు, ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వనున్నాడు. ఇదిలా ఉండగా, ఈ సినిమా విడుదలపై అనేక రకాల రూమర్లు వస్తున్నాయి. మేకర్స్ ఏప్రిల్ 18న సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించినా, ఇప్పటి వరకు ప్రమోషన్లు ప్రారంభించలేదు. దీంతో సినిమా వాయిదా పడే అవకాశముందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. సాధారణంగా అనుష్క సినిమాలకు ప్రీ రిలీజ్ హైప్ ఉండటం సహజం. కానీ 'ఘాటి' విషయంలో ఇప్పటి వరకు టీజర్, ఒకట్రెండు పోస్టర్లను మినహా ప్రొమోషన్ల జాడ కనిపించకపోవడంతో ఈ అనుమానాలు మరింత బలంగా మారాయి. భారీ అంచనాలున్న ఈ సినిమా విడుదల వాయిదా వేస్తారా లేక మేకర్స్ ఒక్కసారిగా ప్రమోషన్లను స్టార్ట్ చేసి అనుకున్న తేదీకే రిలీజ్ చేస్తారా అన్నది ఆసక్తిగా మారింది. క్రిష్ సినిమాలు సాధారణంగా విజువల్‌గా రిచ్‌గా ఉంటాయి. పీరియాడికల్ సినిమాలు, పవర్‌ఫుల్ ఫిమేల్ లీడ్ క్యారెక్టర్స్‌ను హైలైట్ చేసే విధంగా ఆయన సినిమాలు రూపొందుతాయి. ఇదే ఫార్మాట్‌లో 'ఘాటి' కూడా ఉంటుందని భావిస్తున్నారు. క్రిష్ కూడా ఈ సినిమాతో తప్పనిసరిగా స్ట్రాంగ్ హిట్ అందుకోవాల్సిన అవసరం ఉంది. హరిహర వీరమల్లు ఆలస్యం అవుతుండడంతో ఆయన తప్పుకుని మరి ఈ సినిమా స్టార్ట్ చేశారు. మరి సినిమా హడావుడి ఎప్పుడు స్టార్ట్ అవుతుందో చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**